ప్రజాశక్తి
మంగళవారం 30 ఏప్రిల్ 2024 8 పేజీలు
కర్నూలు నంద్యాల





హార్టికల్చర్ అభివృద్ధికి చర్యలు

- హంద్రీనీవా ద్వారా సాగునీరు - డ్రిప్ ఇరిగేషన్‌కు సబ్సిడీ - ప్రజాగళం సభల్లో చంద్రబాబు

ప్రజాశక్తి - ప్యాపిలి/నందికొట్కూరు టౌన్

నంద్యాల జిల్లాలో హార్టికల్చర్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. సోమవారం డోన్, నందికొట్కూరు ప్రజాగళం సభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. హంద్రీనీవా నీరు తీసుకొచ్చి సాగునీరు ఇస్తామన్నారు. డ్రిప్ ఇరిగేషన్‌కు రాయితీ ఇస్తామని, అరటికి కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. బేతంచర్లలో వాగులను కూడా మంత్రి ముఠా కబ్జా చేశారని విమర్శించారు. దొంగ మద్యం వ్యాపారం చేసుకునేవాళ్లు నీతులు చెబుతున్నారని మండిపడ్డారు. స్టోన్ వ్యాపారులకు వేధింపులు లేకుండా చేస్తామన్నారు. జలదుర్గాన్ని మండలంగా చేస్తామని హామీ ఇచ్చారు. కాల్ మనీ నుంచి ప్రజలను కాపాడతామని, పాణ్యం సిమెంట్ కార్మికులకు న్యాయం చేస్తామని తెలిపారు.



డోన్‌లో మాట్లాడుతున్న చంద్రబాబు



నందికొట్కూరులో మాట్లాడుతున్న చంద్రబాబు

పిట్టకథల మంత్రికి ఇక కాలం చెల్లిందని, రాజకీయ సన్యాసం తప్పదని హితవు పలికారు. అప్పులు చేసేది బుగ్గన.. అప్పులు కట్టేది ప్రజలని తెలిపారు. సుబ్బారెడ్డికి న్యాయం చేసే బాధ్యత తనదని, సుబ్బారెడ్డి అభిమానులు కోట్లకు ఓటేయాలని కోరారు. సూర్య ప్రకాష్ రెడ్డి గెలుపు సుబ్బారెడ్డి గెలుపు అని తెలిపారు. జగన్ ధన దాహం కోసం ఆడబిడ్డల తాళి తెంచేస్తున్నాడని, 'జె' బ్రాండు మద్యం పూర్తిగా రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. టిడిపి నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి మాట్లాడుతూ... ఆర్థిక మంత్రి జాదూల మంత్రి అని, ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్లు చూపిస్తున్నారని తెలిపారు. జాదు తప్ప అభివృద్ధి ఏమీ చేయడం లేదన్నారు. మహిళలకు రక్షణ, యువతకు ఉద్యోగాలు, రైతులు బాగుపడాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. డోన్ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ... నామినేషన్ వేయలేని మంత్రి రాజ్యమేలుతాడా అని ప్రశ్నించారు. బుగ్గనకు రైతులపైన, ఈ ప్రాంతంపైన ప్రేమ లేదన్నారు. నియోజకవర్గంలో అనేక సమస్యలు వార్త 3లో



ప్రచారం నిర్వహిస్తున్న పాణ్యం సిపిఎం అభ్యర్థి గౌస్‌దేశాయ్

పాణ్యం సిపిఎం అభ్యర్థి ప్రచారానికి

విశేష స్పందన

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

పాణ్యం అసెంబ్లీ సిపిఎం అభ్యర్థి డి.గౌస్ దేశాయ్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. రామకృష్ణ ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నేషనల్ హైవే పక్కవున్న బంగ్లా ఏరియా నుంచి డప్పుల దరువులతో మెయిన్ బజార్ మీదుగా పంచాయతీ ఆఫీస్ ఏరియా, ఎస్‌సి కాలనీ తదితర కాలనీలలో సిపియం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించింది. సిపిఎం మండల కార్యదర్శి బి.నాగన్న అధ్యక్షతన బస్టాండ్ సెంటర్లో నిర్వహించిన సభలో పాణ్యం అసెంబ్లీ సిపిఎం అభ్యర్థి డి.గౌస్ దేశాయ్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజల పైన భారాలు చేస్తూ సంపన్నులకు దోచిపెడుతుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం మైనార్టీలను అణచివేస్తుందని, అలాంటి ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన బిజెపికి తొత్తుగా వ్యవహరిస్తున్నాయని, వాటిని ఓడించి ఇండియా వేదికను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇండియా వేదిక కాంగ్రెస్, సిపిఐలు బలపరుస్తున్న పాణ్యం అసెంబ్లీ స్థానానికి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించి ప్రశ్నించే వారిని అసెంబ్లీకి పంపాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వార్త 3లో

గొంతెండుతోంది..

- తాగునీరు ఇవ్వండి
- ఎంపిడిఒ కార్యాలయం ముందు కులుమాల గ్రామస్తుల ధర్నా
- ఖాళీ బిందెలతో నిరసన



ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న కులుమాల గ్రామస్తులు

ప్రజాశక్తి - గోనెగండ్ల

గత రెండు నెలలుగా గ్రామంలో తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చింది. జల జీవన్ మిషన్ కింద ఇంటింటికీ కుళాయి పేరుతో ఎక్కడికక్కడ తవ్వేసి చేపట్టిన పనులు అసంపూర్తిగా వదిలివేయడంతో సమస్య మరింత తీవ్రమైంది. ఈ సమస్యను ఆదిలోనే పరిష్కరించాలని ఎంతమందితో మొరపెట్టుకున్నా ఫలితం లేదు. 'గుక్కెడు నీటి కోసం గొంతెండుతోంది.. తాగునీరు ఇవ్వండి' అంటూ గ్రామస్తులు ఖాళీ బిందెలతో గోనెగండ్లలోని ఎంపిడిఒ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపే స్థాయికి చేరుకుంది.

మండలంలోని కులుమాల గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు పెద్ద ఎత్తున ఖాళీ బిందెలతో తరలివచ్చారు. సోమవారం ఎంపిడిఒ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేపట్టారు. ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. గ్రామంలో రెండు నెలలుగా నీటి సమస్య నెలకొందని, పరిష్కరించాలని అధికారులను, నాయకులను కోరినప్పటికీ ఎలాంటి ఫలితం లేదని, ప్రస్తుతం వారం, పది రోజులకోసారి కూడా వార్త 3లో

బరిలో 278 మంది

- పార్లమెంట్‌కు 50 మంది, అసెంబ్లీకి 228 మంది
- అత్యధికంగా నంద్యాల పార్లమెంట్‌కు, అత్యల్పంగా మంత్రాలయం అసెంబ్లీకి

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తయింది. సోమవారం సాయంత్రానికి బరిలో నిలిచిన అభ్యర్థుల జాబితా వెలువడింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 278 మంది ఎన్నికల బరిలో నిలిచారు. రెండు పార్లమెంట్ స్థానాలకు 50 మంది, 14 అసెంబ్లీ స్థానాలకు 228 మంది పోటీ పడుతున్నారు. అత్యధికంగా వార్త 3లో

స్ట్రాంగ్ రూముల పరిశీలన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఎన్నికల నిర్వహణ సందర్భంగా రాయలసీమ యూనివర్సిటీలోని స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాల్‌లో చేసిన ఏర్పాట్లను సోమవారం జనరల్ అబ్జర్వర్లు జాఫర్ పిసి, మీర్ తారిఖ్ అలీ, కర్నూలు పార్లమెంట్, కర్నూలు, కోడుమూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం, పత్తికొండ, ఆదోని, ఆలూరు అసెంబ్లీ నియోజకవర్గాల పోలీస్ అబ్జర్వర్ ఉమేష్ కుమార్ కలెక్టర్ డాక్టర్ జి.సృజనతో కలిసి పరిశీలించారు. రాయలసీమ యూనివర్సిటీలో స్ట్రాంగ్ రూంల్లో భద్రతా పరంగా గట్టి ఏర్పాట్లు చేయాలని సూచించారు. కౌంటింగ్ నిర్వహించనున్న సందర్భంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఎక్కడా ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలని సూచించారు. కలెక్టర్ స్థానిక రాయలసీమ యూనివర్సిటీలో చేస్తున్న ఏర్పాట్లను గురించి వివరించారు. చెక్ లిస్ట్ ప్రకారం అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఏయే నియోజకవర్గాలు ఏ బిల్డింగులో ఏర్పాటు చేశారు, యూనివర్సిటీలోని లేఔట్ ప్రకారం ఏ బిల్డింగ్ ఎంత వైశాల్యం ఉందని, పార్కింగ్ ఏర్పాట్లను గురించి, సిసి కెమెరాల ఏర్పాటు, రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు తదితర అంశాలను జిల్లా కలెక్టర్ అబ్జర్వర్లకు వివరించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. అన్ని భవనాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్‌పి కృష్ణకాంత్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఇరిగేషన్ ఎస్‌ఇ రెడ్డి శేఖర్ రెడ్డి, ఆర్అండ్‌బి ఎస్‌ఇ నాగరాజు, టిడ్కో ఎస్ఇ రాజశేఖర్, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.



లేఅవుట్‌ను పరిశీలిస్తున్న అధికారులు

ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వర్తించండి

- ఎన్నికల వ్యయపరిశీలకులు, కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-నంద్యాల కలెక్టరేట్

వచ్చే నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌ను శాంతియుతంగా, స్వేచ్ఛగా, ఎలాంటి హింసాత్మక ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని సమన్వయంతో వ్యవహరించి విజయవంతం చేయాలని సాధారణ, వ్యయ, పోలీస్ పరిశీలకులు నోడల్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఎన్నికల సమర్థవంత నిర్వహణపై నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం వ్యయ పరిశీలకులు ఎస్.మణికందన్, అసెంబ్లీ నియోజకవర్గవర్గాల వ్యయపరిశీలకులు పంకజ్ కుమార్, అన్నవి దినేష్ కుమార్, పోలీస్ అబ్జర్వర్ వార్త 3లో



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

నిఘా వ్యవస్థ మరింత బలోపేతం : ఎన్నికల పరిశీలకులు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : లిక్కర్, నగదు అక్రమ రవాణాపై పటిష్టమైన నిఘా ఉంచాలని, జిల్లా సరిహద్దుల్లో ఉండే చెక్ పోస్ట్ లలో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని జనరల్ అబ్జర్వర్లు జాఫర్ పి సి, మీర్ తారిఖ్ అలీ, పోలీస్ అబ్జర్వర్ ఉమేష్ కుమార్ ,జిల్లా ఎస్పి కృష్ణకాంత్‌కు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో జనరల్ అబ్జర్వర్లు జాఫర్ పిసి, మీర్ తారిఖ్ అలీ, పోలీస్ అబ్జర్వర్ ఉమేష్ కుమార్‌లకు జిల్లా కలెక్టర్ డా జి.సృజన తో కలిసి జిల్లా ఎస్‌పి కృష్ణకాంత్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అబ్జర్వర్లు ముందుగా రాష్ట్రంలో ప్రతి పోలింగ్ కేంద్రానికి పోలీస్ సిబ్బంది డిప్లామాయ్‌మెంట్ , నగదును సీజ్ ఎక్కువగా ఏ నియోజకవర్గంలో చేశారనే వివరాలను జిల్లా ఎస్పీ ని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా నాన్ బెయిలబుల్ వారెంట్ కేసులు, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా లైసెన్సెడ్ వెపన్స్ డిపాజిట్, సి ఆర్ పి సి 110, 107, 109, 151 సెక్యూరిటీ కేసెస్ గురించి, ఇవిఎం స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్ సెక్యూరిటీ అరేంజ్మెంట్ గురించి కలెక్టర్, ఎస్‌పితో చర్చించి, తగిన సూచనలు జారీ చేశారు. ఎస్‌పి మాట్లాడుతూ గత 6 నెలల నుండి ఎన్నికల నిర్వహణకు తీసుకుంటున్న చర్యలు, సెక్యూరిటీ డిప్లాయ్మెంట్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలను ఏ విధంగా గుర్తించాం, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు తీసుకుంటున్న ప్రణాళికల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జనరల్ అబ్జర్వర్లకు, పోలీస్ అబ్జర్వర్ కు వివరించారు. కర్నూలు జిల్లాకు తెలంగాణ, కర్ణాటక రెండు ఇంటర్ స్టేట్ బార్డర్లు ఉన్నందున అందుకు అనుగుణంగా ముఖ్యమైన ఇంటర్ స్టేట్ బార్డర్ చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలంగాణ బార్డర్ కి సంబంధించి పంచలింగాల, సుంకేసుల చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశామన్నారు. కర్ణాటక బార్డర్‌కు సంబంధించి రాయచూరు జిల్లా సరిహద్దులలో మాధవరం చెక్ పోస్ట్‌ను, బళ్లారి జిల్లా సరిహద్దులలో బాపురం, పెద్దహరివాణం, మార్లమడికి, క్షేత్రగుడి చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాలతో పోలిస్తే కర్ణాటక రాష్ట్రంలో మద్యం ధర తక్కువ ఉన్నందున లిక్కర్ మూవ్‌మెంట్ కర్ణాటక బార్డర్ నుండి ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. జిల్లాలో 2204 పోలింగ్ కేంద్రాలు, 1096 పోలింగ్ లొకేషన్లలో ఉన్నాయని తెలిపారు.. అందులో 320 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, 155 క్రిటికల్ పోలింగ్ లోకేషన్లు ఉన్నాయని, 18 వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలు, 11 వల్నరబుల్ పోలింగ్ లొకేషన్లు ఉన్నాయని, 1866 నార్మల్ పోలింగ్ కేంద్రాలు, 930 పోలింగ్ లోకేషన్లు ఉన్నాయని తెలిపారు. గైడ్ లైన్స్ ప్రకారం పోలీస్ సిబ్బందిని డిప్లాయ్ చేయడం జరిగిందని ఎస్‌పి వివరించారు .కర్నూలు జిల్లాల్లో లిక్కర్ సీజ్ డిసెంబర్ 23, 2023 నుండి మార్చి 15 వరకు రూ కోటి 38 లక్షల విలువ గల లిక్కర్ సీజ్ చేశామన్నారు. మార్చి 16 నుండి ఏప్రిల్ 28 వరకు రూ.2 కోట్ల 18 లక్షల విలువ గల లిక్కర్ సీజ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే లిక్కర్ సీజ్ చేయడంలో కర్నూలు జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు.. నగదు రూపంలో డిసెంబర్ 26, 2023 నుండి మార్చి 15 వరకు రూ.3 కోట్ల 33 లక్షల విలువ గల నగదును సీజ్ చేశామన్నారు. మార్చి 16 నుండి ఏప్రిల్ 28 వరకు రూ.62 లక్షల విలువ గల నగదును సీజ్ చేశామన్నారు. ప్రిషియస్ మెటల్స్(బంగారం, సిల్వర్) డిసెంబర్ 26, 2023 నుండి మార్చి 15 వరకు రూ.3 కోట్ల 10 లక్షల విలువ గల ప్రిషియస్ మెటల్స్(బంగారం, సిల్వర్) సీజ్ చేశామన్నారు. మార్చి 16 నుండి ఏప్రిల్ 28 వరకు రూ.50 లక్షల విలువ గల ప్రిషియస్ మెటల్స్(బంగారం, సిల్వర్) సీజ్ చేశామని పేర్కొన్నారు.ఉచితంగా పంపిణీ చేసే చీరలు, టీ షర్టులు, టోపీలు, స్టికర్లు, పంప్లెట్లు, పార్టీ బ్యాగులు, పార్టీ స్కార్ఫ్లు లాంటివి రూ.24 వేల విలువ గల వాటిని సీజ్ చేశామన్నారు. ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించే చర్యల్లో భాగంగా గ్రామాల్లో గ్రామ పర్యటనలు, పల్లెనిద్ర కార్యక్రమాలను కూడా నిర్వహించామన్నారు. కొన్ని చోట్ల ఇబ్బంది కలిగించే వారి మీద కూడా బైండోవర్ కేసులను నమోదు చేశామన్నారు.

సిపిఎం సానుభూతిపరుడి మృతికి సంతాపం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఓర్వకల్లు మండలం శకునాల గ్రామంలో సిపిఎం అభివృద్ధికి కృషి చేసిన సిపిఎం సానుభూతిపరుడు రాముడు అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన పార్థీవ దేహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామకృష్ణ, మండల నాయకులు షాజహాన్ , చంద్రబాబు నాయుడు, చాంద్‌బాషలు పూలమాలవేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. జి రామకృష్ణ మాట్లాడుతూ శకునాల గ్రామంలో సిపిఎం నిర్వహించిన అనేక పోరాటాల్లో ఆయన పాల్గొని పార్టీ అభివద్ధికి కృషి చేశారని అన్నారు.



స్ట్రాంగ్ రూమ్ పరిసరాల పరిశీలన

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

సార్వత్రిక ఎన్నికలు 2024 షెడ్యూల్ మేరకు, 137 కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి సోమవారం ఔట్‌డోర్ స్టేడియంలో తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ పరిసరాలను కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎ భార్గవ్ తేజ పరిశీలించారు. మేన జరగబోయే ఇవిఎం కమిషనింగ్ ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులు పొందుపరిచిన రికార్డులను పరిశీలించారు. మే2న ఇవిఎం కమిషనింగ్ ప్రక్రియ దృష్ట్యా, ఇప్పటికే స్టేడియంలో ఉన్న మిగితా గదుల్లోని సామాగ్రిని అధికారులు తరలించారు. ఈ పరిశీలనలో ఇంజనీరింగ్ విభాగం నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షాకీర్ హుస్సేన్, డి ఇఇ రవిప్రకాష్ నాయుడు , డిఇఇ గిరిరాజు , ఎఇ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



వైసిపిలో చేరిన 6వ వార్డు ప్రజలు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు నగరం 6వ వార్డుకు చెందిన రసూల్ రహీం , 200 కుటుంబాలు సయ్యద్ నయీముద్దీన్ ఆధ్వర్యంలో కర్నూలు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎఎండి ఇంతియాజ్ , కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి మోహన్‌రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు తెర్నేకల్ సురేందర్ రెడ్డి, సిహెచ్.మద్దయ్య, సమక్షంలో చేరారు. వారికి ఇంతియాజ్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైసిపి మేనిఫెస్టో నచ్చి వైసిపిలో చేరామని వారన్నారు. ఇంతియాజ్ గెలుపు కోసం తాము కృషి చేస్తామని అన్నారు.

సిపిఎంకు ఓటు వేసి నగర అభివృద్ధికి బాటలు వేయండి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎంకు ఓటు వేసి నగర అభివృద్ధికి పాటు పడాలని యువజన రాష్ట్ర నాయకులు జి.రామన్న, నాయకులు యేసు, వర్మ రాఘవేంద్ర, అబ్దుల్లా, రంగప్ప, గోవర్ధన్, హుస్సేన్, భీసన్నలు కోరారు. కాంగ్రెస్, సిపిఐ బలపరిచిన పాణ్యం సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి డి గౌస్ దేశాయ్‌ని గెలిపించాలని కోరుతూ షరీన్ నగర్లో ఇంటింట ప్రచారం నిర్వహించారు. నిరుద్యోగం రోజురోజుకు పెరుగుతోందని, పాలకులు మాత్రం చిత్తశుద్ధితో పరిష్కారం చూపడం లేదన్నారు. నగరంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపిని దానికి వంత పాడుతున్న వైసిపి, టిడిపి పార్టీలను చిత్తుగా ఓడించి ప్రజల పక్షాన నిలబడిన సిపిఎంను ఆదరించాలని కోరారు.



రామన్న నాయకత్వంలో ప్రచారం నిర్వహిస్తున్న విద్యార్థి యువజన సంఘాల నాయకులు

పేదల నాయకుడు రామచంద్రయ్యను గెలిపించండి

ఉపాధి కూలీలకు సిపిఐ వినతి

ప్రజాశక్తి -పత్తికొండ

ఇండియా కూటమి బలపరుస్తున్న సిపిఐ పత్తికొండ అసెంబ్లీ అభ్యర్థి పేదల నాయకుడు పి. రామచంద్రయ్య ను గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య తెలిపారు. సోమవారం అసెంబ్లీ అభ్యర్థి పి. రామచంద్రయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య, మండల కార్యదర్శి డి. రాజా సాహెబ్ తో కలిసి మండలంలోని చందోలి గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను కలుసుకొని ఓట్లు అభ్యర్థించారు. అలాగే పులికొండ, కనక దిన్నె, కోతి రాళ్ల, దూదేకొండ గ్రామంలో ఇంటింటికి తిరిగి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ పేద ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే తనను ఆదరించినట్లయితే, అసెంబ్లీలో రైతు, కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై తమ గళం వినిపిస్తానన్నారు. నియోజకవర్గం అభివృద్ధి తో పాటు , సాగు, తాగునీరు,టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు, యువతకు ఉపాధి



అవకాశాలు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు కు కృషి చేస్తానన్నారు. అసెంబ్లీ అభ్యర్థి రామచంద్రయ్య కంకి కొడవలి గుర్తుకు, కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రాం పుల్లయ్య యాదవ్ హస్తం గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పరి మండల కార్యదర్శి విరుపాక్షి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు కారన్న, పెద్ద ఈరన్న, నాగేంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



టిడిపిలో 50 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

కోడుమూరు మండల కేంద్రంలో 50 వైసిపి కుటుంబాలు టిడిపిలో వచ్చి చేరాయి. సోమవారం కొడుమూరు పట్టణ కేంద్రంలో గంగాధర్ ఆధ్వర్యంలో 50కి పైగా ముస్లిం కుటుంబాలు వైసిపి నుంచి టిడిపిలోకి చేరారు. వారికి దస్తగిరి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు పక్కిరి మహబూబ్ భాష, షేక్షావలి, షేక్అలీ, బడేసా, ఉసేన్ మియ, మాబాష, హైదర్, మహబీ, అబ్దుల్, అజమ్, ఇబ్రహీం, అలి, మాలిక్, మహీద్, షాపి, రాఫిక్,అన్వర్, ఉస్సేన్‌బాష తదితర నాయకులు కార్యకర్తలు చేరారు.

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి

ఇంటింటి ప్రచారంలో సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఇండియా వేదిక బలపరుస్తున్న సిపిఎం పాణ్యం నియోజకవర్గపు ఎమ్మెల్యే అభ్యర్థి డి.గౌస్ దేశాయ్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై మన ఓట్లు వేసి వేయించి గెలిపించంచాలని సిపిఎం నాయకులు సిపిఎం జిల్లా నాయకులు గోవిందు, ఎన్.అలివేలు, లక్ష్మన్న, ఆవాజ్ కమిటీ నాయకులు నయాంబాష, ఐద్వా నాయకురాలు అరుణమ్మ, జయలక్ష్మి, వీరమ్మ, సిపిఎం, నాయకులు మద్దిలేటి, మునిస్వామి, జగదీశ్వర్ గౌడు, ప్రవీణ్ తదితరులు కోరారు. 41 వ వార్డు ఎల్కూరు బంగ్లాస్, వసుంధర ఇండిపెండెంట్ హౌస్ కాలనీలలో రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సౌకర్యం లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం పార్టీ ప్రచార బృందానికి స్థానిక ప్రజలు తెలిపారు. 2004 నుండి 2009 వరకు శాసనసభ్యుడిగా ఉన్నటువంటి ఎం.ఎ. గఫూర్ ఉన్నప్పుడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు, నీటి సరాపరకు వాటర్ హెడ్ ట్యాంకులు, సిసి రోడ్లు, ప్రజలందరికీ ఇల్లు, ఇళ్ల స్థలాలు సమస్యలను సంపూర్ణంగా పరిష్కరించారని అన్నారు. ఆ తరువాత 15 సంవత్సరాలుగా రెండుసార్లు కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఒకసారి గౌరు చరిత రెడ్డి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన స్థానిక సమస్యలు పట్టించుకోవడంలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ఇండియా కూటమి బలపరిచినటువంటి సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయ్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపిస్తే సమస్యలు పరిష్కరిస్తామని సిపిఎం నాయకులు తెలిపారు. కొత్త కాలనీలలో పార్కు స్థలాలను అభివృద్ధి చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతామని అన్నారు.



ప్రధానంగా చెత్త సమస్య వల్ల దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం, ప్రతిపక్ష టిడిపి రెండు పార్టీలు నరేంద్ర మోడీకి వంతపాడి రాష్ట్రానికి ఇవ్వాల్సిన ప్రత్యేక హోదా, రాయలసీమ అభివృద్ధికి ప్యాకేజీ, కడప ఉక్కు, ప్రాజెక్టుల నిర్మాణం వంటి సమస్యలను గాలికొదిలేసారని విమర్శించారు. నరేంద్ర మోడీ యువతకు ఉపాధి, ధరలను అదుపు చేయడంలో ఘోరంగా విఫలం చెందారని వారి ఆరోపించారు. అందువల్ల ఇండియా కూటమి నంద్యాల ఎంపి అభ్యర్థి లక్ష్మీనరసింహ యాదవ్ హస్తం గుర్తుకు, సిపిఎం పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి గౌస్ దేశాయి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి వేయించి గెలిపించాలని కోరారు.

హార్టికల్చర్ అభివృద్ధికి చర్యలు

మొదటి పేజీ తరువాయి...

ఉన్నాయని, ఆ సమస్యలు పరిష్కారం కావాలంటే టిడిపి రావాలని అన్నారు. ఎన్నికల్లో నీతికి, అవినీతికి మధ్య పోటీ అని తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య, టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి ధర్మవరం సుబ్బారెడ్డి, టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇన్‌ఛార్జీ మాండ్ర శివానంద రెడ్డి, నందికొట్కూరు ఇన్‌ఛార్జీ గౌరు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

నందికొట్కూరు టౌన్ : నందికొట్కూరు నియోజకవర్గంలోనే శ్రీశైలం ప్రాజెక్టు వెనుక జలాలు హంద్రీనీవా, బానకచర్ల, రాయలసీమకు గుండెకాయ వంటివి కానీ ఈ ప్రాంతానికి నీరు లేదు. నేను అధికారంలోకి వస్తే నందికొట్కూరుకు సాగు, తాగునీరు అందిస్తానని, సస్య శ్యామలం చేస్తానని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం నందికొట్కూరు పట్టణంలోని పటేల్ సెంటర్లో ప్రజా గళం సభలో ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలో ఉన్నప్పుడు తంగడంచను భారతదేశ సీడ్ హబ్బుగా చేసేందుకు పనులు ప్రారంభిస్తే ఆ అభివృద్ధి వైసిపి పాలనలో ఆగిపోయిందని అన్నారు. జైన్ ఇరిగేషన్ ప్రాజెక్టును తీసుకొని వస్తే నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి 12 పంపుల ద్వారా సాగునీరు అందించిన ఘనత టిడిపిదే నని అన్నారు. ఓర్వకల్లు ఎయిర్‌పోర్టు నిర్మించి, సోలార్ పార్కు ద్వారా ఎంతో అభివృద్ధి చేశానని అన్నారు. ఈ ఐదు సంవత్సరాలలో అభివృద్ధి జాడలేదని అన్నారు. రాయలసీమ ద్రోహి జగన్ అని అన్నారు. సైకో అహంకారి దోపిడీదారుడు జగన్ అని అతడు ఊరికి ఒక సైకోను తయారు చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి సంపదను సృష్టించి రాష్ట్రాన్ని అభివద్ధి చేసేలా ఉండాలి కానీ బటన్ నొక్కేందుకు కాదని అన్నాడు. ఈ సభలో మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపిస్తే ఎంత మెజారిటీతో గెలిపిస్తే అంతకు మూడంతలు రైతులకు సాగునీరును అందిస్తామని అన్నారు. ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఎన్ని అవంతరాలు సృష్టించిన కేసులు పెట్టినా భయపడే ప్రసక్తి లేదని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని గెలిపిస్తేనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ టిడిపి ఎంపి అభ్యర్థి బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేగా గిత్త సూర్య లకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ గౌరు వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

విశేష స్పందన

మొదటి పేజీ తరువాయి...

వర్గ సభ్యులు జి.రామకృష్ణ మాట్లాడుతూ పాణ్యం నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రజలకు ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. మండలం పక్కనే హంద్రీనీవా కాలువ వెళ్తున్న ఇక్కడి రైతుల భూములు వర్షాలు లేక ఎండిపోతున్నాయని, ఈ భూముల సాగునీటి కోసం ఏమైనా కృషి చేశారా అని కాటసాని రాంభూపాల్ రెడ్డిని ప్రశ్నించారు. పరిశ్రమల పేరుతో మండలంలో వేలాది ఎకరాల భూమిని తీసుకుంటే తక్కువ నష్టపరిహారం ఇప్పించి ఇదే తన ఘనతగా ఆయన చెప్పుకుంటున్నారని, దీనికి సిగ్గుపడాలని అన్నారు. పరిశ్రమల పేరుతో భూములు కొల్పోతే రైతుల పక్షాన నిలబడింది, కేసులు పెట్టిన భయపడక పోరాడి న్యాయమైన నష్టపరిహారం అందేలా చేసిన ఘనత సిపిఎందని అన్నారు. హైవే పై నన్నూరు దగ్గర ప్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం పోరాడింది, మహిళలకు ఇబ్బందికరంగా వున్న వైన్ షాపు తొలగింపు కోసం పోరాటం చేసింది సిపిఎం పార్టీయేనని అన్నారు. గతంలో ఈ నియోజకవర్గ నుంచి అనేక పార్టీల వారిని అసెంబ్లీకి పంపారని ఈసారి సిపిఎంకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు పఠాన్ మియ్యా, సిపిఎం జిల్లా నాయకులు జి. మధు, మండల నాయకులు జి.శ్రీధర్, షాజహాన్, మధుసూదన్, మల్లేష్, మాసుం బాషా, బషీర్, రాము, అంజి, సలామ్ బాషా, వెంకటేశ్వర్లు, సుధాకర్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఆంథోని, బాలరాజు పాల్గొన్నారు.

గొంతెండుతోంది

మొదటి పేజీ తరువాయి...

గ్రామంలో ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీరు అందకపోతే ఎలా అని ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామంలో కొందరికే తాగునీరు

గ్రామంలో మూడు బోర్లతో నీటి సరఫరా జరుగుతోంది. కొత్త బీసీ కాలనీ, పాత బీసీ కాలనీలకు వారం, పది రోజులకోసారి కూడా నీటి సరఫరా జరగడం లేదు. గ్రామంలో ఆధిపత్యం చెలాయించే కొంతమందికి మాత్రం రోజూ తాగునీరు అందుతోందని, దీనిపై మండల అధికారులు విచారించి గ్రామంలో అందరికీ తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. అనంతరం సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎంపిడిఒ సోనీబాయికి వినతిపత్రం అందజేశారు. బిజెపి నాయకులు గద్వాల రవి, టి.మల్లికార్జున పాల్గొని గ్రామస్తులకు మద్దతుగా అధికారులతో వాదనకు దిగారు. కురువ శేషు, కొండన్న, వెంకటేశ్వర రెడ్డి, వడ్డే మద్దిలేటి, కురువ దరగన్న, కురువ రంగన్న, జోగి మద్దిలేటి, జోగి గుండు, చాకలి చంద్ర, మహిళలు పాల్గొన్నారు.

ట్యాంకర్లతో నీటి సరఫరాకు చర్యలు

- ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ శ్రీనివాస్ రెడ్డి

గ్రామంలో ఐదు బోర్లు ఉండగా రెండు బోర్లు పని చేయడం లేదు. మూడు బోర్లతో గ్రామంలో నీటి సరఫరా సాగుతోంది. ప్రస్తుతం గ్రామంలో నెలకొన్న తాగునీటి ఎద్దడిని నివారించేందుకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తాం.

ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వర్తించండి

మొదటి పేజీ తరువాయి...

హిమాన్సు శంకర్ త్రివేది, కిరణ్ తొట్టుపురం, అశోకన్, టికారాం మీనా, నంద్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు , జిల్లా ఎస్‌పి కె. రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సమీక్షించారు. 16 కమిటీల నోడల్ అధికారులు, సబ్ డివిజనల్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు. పరిశీలకులు మాట్లాడుతూ సమర్థవంత పోలింగ్ నిర్వహణపై ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు మే నెల 6, 7 తేదీలలో మరో మారు పూర్తిస్థాయి శిక్షణ ఇవ్వాలని సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు సమకూర్చాలన్నారు. సీజర్ మేనేజ్‌మెంట్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించి అక్రమ రవాణాను నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటికల్ సర్వేలైన్ టీములు మరింత చురుకుగా పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రిటర్నింగ్ అధికారులు రెండు రోజుల కోసారి అన్ని టీములతో సమీక్ష నిర్వహించుకొని దిశా నిర్దేశం చేయాలని సూచించారు. అవసరం ఉన్న ప్రాంతాల్లో అదనపు ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటికల్ సర్వేలైన్ టీమ్ బృందాలను ఏర్పాటు చేసుకునేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ రోజు ఇవిఎంలలో ఏవైనా సాంకేతిక సమస్యలు ఉత్పన్నమైతే అరగంటలోగా బెల్ ఇంజనీర్లతో రెక్టిపై చేయించి పోలింగ్‌కు అంతరాయం లేకుండా అన్ని పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సోషల్ మీడియాలో ప్రసారమవుతున్న కథనాలు, పత్రికలలో ప్రచురితమవుతున్న పెయిడ్ న్యూస్ కు సంబంధించి నోటీసులు జారీ చేయడంతో పాటు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటర్లను ప్రభావితం చేసే అంశాలపై ప్రత్యేక పటిష్ట నిఘా పెట్టాలని పోలీసు అధికారులను సూచించారు. ఎన్నికల సమయంలో అభ్యర్థులు చెసే ఖర్చుల వివరాలు ఎప్పటికప్పుడు ఆడిటింగ్ బృందానికి అందచేయాలన్నారు. కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రక్రియలో భాగంగా జిల్లాలో చేపట్టిన ప్రణాళిక వివిధ బృందాలు నిర్వహిస్తున్న విధులపై సమగ్ర సమాచారాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలకులకు వివరించారు. జిల్లాలోని 6 నియోజక వర్గాల పరిధిలో 1711 పోలింగ్ కేంద్రాలు, 146 క్రిటికల్ పోలింగ్ స్టేషన్స్, పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు, పోలింగ్ సిబ్బందికి నిర్వహించిన రెండు విడతల శిక్షణ, విడత శిక్షణ తరగతులు నిర్వహించారు. పోస్టల్ బ్యాలెట్, హోం ఓటుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వివరించారు. కౌంటింగ్ ప్రక్రియకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.

బరిలో 278 మంది

మొదటి పేజీ తరువాయి...

నంద్యాల పార్లమెంట్‌కు 31 మంది పోటీ పడుతుండగా అత్యల్పంగా మంత్రాలయం అసెంబ్లీకి 8 మంది పోటీ పడుతున్నారు.

బరిలో నిలిచిన వారు...

స్థానం	**బరిలో ఉన్న వారి సంఖ్య**
కర్నూలు పార్లమెంట్	**19**
కర్నూలు అసెంబ్లీ	25
పాణ్యం	14
కోడుమూరు	14
ఎమ్మిగనూరు	10
మంత్రాలయం	8
ఆదోని	10
ఆలూరు	12
పత్తికొండ	9
నంద్యాల పార్లమెంట్	**31**
నంద్యాల అసెంబ్లీ	28
ఆళ్లగడ్డ	18
డోన్	16
బనగానపల్లె	28
నందికొట్కూరు	18
శ్రీశైలం	18

రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపికి ఓటేయాలి : బివి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రాష్ట్ర భవిష్యత్తు కోసం యువత టిడిపికి ఓటు వేయాలని టిడిపి అభ్యర్థి డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర రెడ్డి కోరారు. సోమవారం 'యువతతో మళ్లీ రప్పిద్దాం' లో భాగంగా మాచాని సోమప్ప మెమోరియల్ హాలులో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి మండలం, పట్టణం, నందవరం మండలం, గోనెగండ్ల మండలాల్లోని యువతతో భారీ ఎత్తున సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారితో పాటు నిరుద్యోగులను కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మోసం చేశారని విమర్శించారు. ఎన్నికల ముందు రాష్ట్రంలో నిరుద్యోగుల కోసం మెగా డీఎస్సీ నిర్వహిస్తామని, ప్రతేడాది జనవరి నెలను జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పి మోసం చేశారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కిందని ఎద్దేవా చేశారు. దేశ విదేశాల్లో గంజాయి ఎక్కడ దొరికినా, దానికి మూలాలు ఆంధ్రప్రదేశ్ ఉండడం జగన్మోహన్ రెడ్డి పాలనకు నిదర్శనమని విమర్శించారు. యువత తలచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో ఉమ్మడి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువత కోసం చేపట్టే పథకాలను వివరించారు. టిడిపి ఎంపీ అభ్యర్థి బస్తిపాటి కురువ నాగరాజుకు, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పట్టణంలోని 7వ వార్డు ఎస్సీ కాలనీలో టిడిపి వార్డు ఇన్‌ఛార్జీ అంబేద్కర్ అధ్యక్షతన బీవీ.జయనాగేశ్వర రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



మాట్లాడుతున్న టిడిపి అభ్యర్థి బీవీ

టిడిపిలోకి వైసిపి హాలహర్వి నాయకులు

నందవరం మండలం హాలహర్వి గ్రామానికి చెందిన 80 వైసిపి కుటుంబాలు బీవీ ఆధ్వర్యంలో టిడిపిలో చేరాయి. వారికి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బాబు మోసపూరిత హామీలు

- వైసిపి మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాద చారి

ప్రజాశక్తి - కౌతాళం

కౌతాళంలో చంద్రబాబు నాయుడు నిర్వహించిన 'ప్రజాగళం' సభలో అబద్ధాలు, మోసపూరిత హామీలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేశారని వైసిపి మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాద చారి, వైసిపి నాయకులు లక్ష్మి రెడ్డి, మహేందర్ రెడ్డి, ఏకం రెడ్డి, బసవప్రభు విమర్శించారు. సోమవారం వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అభివృద్ధి జరగలేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు, పులికనుమ, గురు రాఘవేంద్ర, ఆర్‌డిఎస్, వేదవతి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది వైఎస్ఆర్ రాజశేఖర్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. గాజులదిన్నె ప్రాజెక్టు సామర్థ్యం పెంచిన ఘనత జగన్మోహన్ రెడ్డిదని తెలిపారు. కర్నూలు నగరంలో ఈ ప్రాజెక్టు ద్వారా నీటి సమస్య పరిష్కారమైందన్నారు. వేదవతి, ఆర్‌డిఎస్ ప్రాజెక్టులకు ఎన్నికల ముందు హడావిడిగా టెండర్లు పిలిచి పనులు ముందుకు సాగకుండా చేసిన చరిత్ర చంద్రబాబుదని విమర్శించారు. భూ సర్వే చేయకుండానే పనులకు పిలవడం తప్పు అని అన్నారు. ఆర్‌డిఎస్ ఆనకట్ట వద్ద పనులు పూర్తి చేశామన్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో బాలనాగిరెడ్డి ఐదు ఎత్తిపోతల పథకాలు మంజూరు చేయించినట్లు తెలిపారు. పనులు కూడా చివరి దశలో ఉన్నాయని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు పుష్కలంగా సాగునీరు అందిస్తామన్నారు. అబద్ధాలు మాని, ప్రజలకు మంచి చేయడం నేర్చుకోవాలని హితవు పలికారు. మరి గౌడ్, చౌదరి బసవరాజు, వడ్డే రాముడు, అబ్దుల్ సమద్, రామకృష్ణ, హనుమేష్, హంపయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ యాదవ్

ప్రజాశక్తి - ఆదోని

విభజన హామీలను రాబట్టడంలో వైసిపి, టిడిపి ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందని ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి రమేష్ యాదవ్ తెలిపారు. సోమవారం నియోజకవర్గంలోని సాదాపురం గ్రామంలో ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, ప్రత్యేక హోదా ఇస్తామని పార్టీ అధినేత్రి సోనియా గాంధీ మేనిఫెస్టోలో ప్రకటించారని తెలిపారు. రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న బిజెపి పేదలను మరిచి ధనికులకు మాత్రమే ఆర్థిక ప్రయోజనం చేకూర్చిందని విమర్శించారు. నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేయించి ఉపాధి కల్పిస్తామన్నారు. పట్టణంలో రోడ్ల వెడల్పు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ ఏర్పాటు, మరో ఎస్-ఎస్ ట్యాంక్ ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యేగా తనకు అవకాశం కల్పించాలని కోరారు. ఆదోనిలో వైసిపి, బిజెపి అభ్యర్థులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్ని కుయుక్తులు పన్నినా ఆదోనిలో వారిని నమ్మే పరిస్థితి లేదని తెలిపారు. స్థానికుడినైన తనకు ప్రజల ఆదరణ పెరుగుతోందని, కాంగ్రెస్ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నాయకులు దేవిశెట్టి ప్రకాష్, అజయ్ బాబు, కల్లుబావి రాజు, నరసప్ప, ఎల్లప్ప, యువ నాయకులు వంశీ, బసాపురం గోపాల్, షేక్షావలీ ఉన్నారు.



ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న రమేష్ యాదవ్



ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించండి

ఎమ్మెల్యే అభ్యర్థి గౌస్ అభ్యర్థి గౌస్ దేశాయ్

ప్రజాశక్తి - గడివేముల

ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలని ఇండియా కూటమి పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి గౌస్ దేశాయ్ కోరారు. సోమవారం గడివేముల మండలంలోని గని, మంచాలకట్ట, కొర్రపోలూరు, బిలకల గూడూరు బూజునూరు, గడివేముల గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌస్ దేశాయ్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు రైతులు రైతు కూలీలు కార్మికులు కార్మికుల సమస్యలపై ఏ ప్రభుత్వం పట్టించుకోలేదని, ప్రతిపక్షం కూడా ఎలాంటి ఉద్యమాలు చేపట్టలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో ఉన్న నరేంద్ర మోడీకి వైసీపీ, టీడీపీ రెండు పార్టీలు ఊడిగంచేశాయన్నారు. అందువల్లే ప్రజలకు రైతులకు కార్మికులకు ఏ ఒక్కరికి న్యాయం జరగలేదని ఆయన అన్నారు. మండలంలోని గత నాలుగు సంవత్సరాల నుండి మూడు టీఎంసీలు ఉన్న అలగనూరు రిజర్వాయర్ ను మూడు కోట్లతో గండి నీ తయారు చేయించలేదని నంద్యాల నుండి కడప వరకు కుందునది వెంట వెళ్లే పొలాలకు నీళ్లు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా సిపిఎం కార్యదర్శి టి రమేష్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు నాగేశ్వరావు, రణధీర్ రత్నమయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు రవికిరణ్, నంద్యాల మండల అధ్యక్షులు నరసింహులు, నంద్యాల్ సిఐటియు నాయకులు లక్ష్మణ్, బాలు, రామ్ నాయక్, నరసింహ నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గౌస్ అభ్యర్థి గౌస్ దేశాయ్

వైసిపి పాలనలో రైతులు నష్టపోయారు : బిసి ఇందిరా

ప్రజాశక్తి - బనగానపల్లె

వైసిపి పాలనలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోయారని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరా రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కోవెలకుంట్ల మండలం గుంజలపాడు గ్రామంలో ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తులకు ఓట్లు వేసి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డి, నంద్యాల పార్లమెంటు అభ్యర్థి బైరెడ్డి శబరిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీసీ ఇందిరా రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పోతేనే రాష్ట్ర ప్రజల సమస్యలు తీరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న బిసి ఇందిరా రెడ్డి

ఆదరించండి అభివృద్ధి చేసి చూపుతా

- ఇంతియాజ్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ఎన్నికల్లో తనను ఆదరిస్తే నగరాన్ని అభివృద్ధి చూపుతానని కర్నూలు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎఎండి ఇంతియాజ్ అన్నారు. సోమవారం ఆయన ఇంటింటికి ఇంతియాజ్ కార్యక్రమంలో భాగంగా కర్నూలు నగరంలోని 46వ వార్డు, నరసింహారెడ్డి నగర్ ప్రాంతంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అందులో భాగంగా కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, కర్నూలు జిల్లా వైసిపి అధ్యక్షురాలు సత్యనారాయణమ్మ వైసిపి కార్పొరేటర్ నగరూరు శ్రీనివాసరావుతో కలిసి ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా అభ్యర్థిని వార్డు నాయకులు కార్యకర్తలు గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా పేదవారికి జగనన్న విదేశీ విద్యా దీవెన పథకాన్ని ప్రారంభించారన్నారు. ఈ ఘనత జగనన్నకే దక్కుతుందని, ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, వేయించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



భారీ పూలమాలతో సత్కరిస్తున్న నాయకులు

కూటమి అభ్యర్థులను గెలిపించాలి : ఇరిగెల

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ :

రాష్ట్రంఅభివృద్ధి చెందాలంటే టిడిపి-జనసేన ఉమ్మడి కూటమి అభ్యర్థులను గెలిపించాలని తాలూకా జనసేన ఇన్చార్జి ఇరిగెల రాంపుల్లారెడ్డి అన్నారు. సోమవారం ఆళ్లగడ్డ ఉమ్మడి టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ తో కలిసి ఆయన సిరివెళ్ల, రుద్రవరం మండలాల్లో నిర్వహించిన ప్రజాగళం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను ప్రభుత్వం రాగానే రద్దు చేస్తామన్నారు. ఆళ్లగడ్డ టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియను, నంద్యాల పార్లమెంట్ టిడిపి అభ్యర్థి బైరెడ్డి శబరిని గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిరివెళ్ల టిడిపి కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, ఇరిగెల సోదరులు సర్పంచ్ ఇరిగెల విశ్వనాథరెడ్డి, సిరివెళ్ల జనసేన పార్టీ ఇంచార్జి ఇరిగెల ప్రతాప్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, జున్ను ప్రసాద్ రెడ్డి, మిద్దె రాంపుల్లయ్య, డాలు రత్నమయ్య, పెసరాయి చాంద్ బాషా, పసుల నరేంద్ర, పెద్ద బాలయ్య, ఇబ్రహీం ఖాన్, నాగరాజు శెట్టి, పల్లె సాగర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచార సభలో మాట్లాడుతున్న జనసేన ఇన్చార్జి ఇరిగెల రాంపుల్లారెడ్డి

మండలంలో ఎంపి సుడిగాలి పర్యటన

ప్రజాశక్తి - కొత్తపల్లి

కొత్తపల్లి మండలంలో నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి సుడిగాలి పర్యటన కొనసాగింది. సుడిగాలి పర్యటనలో ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డికి పలు గ్రామాల్లో ఉన్న ప్రజలు పలు సమస్యలను విన్నవించారు. సోమవారం మండల పరిధిలోని పాతమాడుగుల ఎర్రమఠం, ముసలిమడుగు, చిన్నగుమ్మడాపురం, పెద్ద గుమ్మడాపురం, సింగరాజుపల్లె బట్టువారిపల్లె శివపురం ఎం.లింగాపురం, గోకవరం ఎదురుపాడు, జడ్డువారిపల్లి, కొక్కెరంచ, నాగంపలి గ్రామాల్లోని ముఖ్యనాయకులతో భేటీ అయి 2024 సార్వత్రికల ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని కోరారు. అనంతరం పలు గ్రామాల్లో ఉన్న మహిళలు మా గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు నీటి సమస్య పలు సమస్యలు ఎంపీ దృష్టికి తెలియపరిచారు. అనంతరం ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు తీరుస్తామని ఆదరించి అవకాశం ఇవ్వాలన్నారు. అందరి మద్దతు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి, ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్, ఎంపీ అభ్యర్థిగా తనను ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డి, నాగంపల్లి సోసైటీ చైర్మన్ గౌరు జనార్ధన్ రెడ్డి, వైస్ ఎంపీపీ సింగారం వెంకటరమణ (రంగ), వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ కె. సుధాకర్ రెడ్డి, కో-ఆప్టేడ్ మెంబర్ మహమ్మద్ గౌస్, సచివాలయాల మండల కన్వీనర్ పి.నాగలక్ష్మిరెడ్డి, కొలనుభారతి ఆలయ ధర్మకర్తల మండలి వెంకటనాయుడు, సర్పంచులు బాల ఎల్లయ్య, షేక్ నాజియ, విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ శివన్న, సొసైటీ మెంబర్ అచ్చిరెడ్డి, మాజీ నాగంపల్లి సొసైటీ చైర్మన్ రామసుబ్బారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మహబూబ్ బాషా వైఎస్సార్సీపీ నాయకులు మల్లికార్జున రెడ్డి. ఆర్ఎంపీ వెంకటేశ్వర్లు, రామలింగా రెడ్డి, రాజు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు చూపిస్తున్న ఎంపీ

మతభేదం లేకుండా ఓటేయండి : టిజి.భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

హిందూ, ముస్లిం అన్న తేడా లేకుండా తనకు ఒక్కసారి ఓటు వేసి గెలిపించాలని కర్నూలు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి టిజి భరత్ ప్రజలను కోరారు. నగరంలోని 8వ వార్డు పెద్దపడఖానా, దండగేరి, బేకారకట్ట, గఫార్ వీధిలో టిజి భరత్ భరోసా యాత్ర చేపట్టి ప్రజలను కలిశారు. కర్నూలులో ఎన్నికలొచ్చాయంటే చాలు కులం, మతం పేరుతో రాజకీయాలు చేయడం అలవాటైపోయిందన్నారు. తమ కుటుంబం 40 ఏళ్లుగా కుల, మత బేధం లేకుండా ప్రజాసేవ చేస్తోందని తెలిపారు. కేవలం ప్రజలకు మంచి చేయాలన్న తపనతో తాను రాజకీయాల్లో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ ఐదేళ్లలో కర్నూలు ఎంతో నష్టపోయిందన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రతి ఒక్కరికీ మేలు జరిగే విధంగా పరిపాలన సాగిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను దగ్గరినుండి చూసి ఆరు గ్యారెంటీలు రూపొందించినట్లు చెప్పారు. ఐదేళ్లలో తన ఆరు గ్యారెంటీలు తప్పకుండా అమలు చేస్తానని చెప్పారు. తెలుగుదేశం పార్టీ ముస్లింల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిందన్నారు. రంజాన్ తోఫాతో పాటు దుల్హన్ పథకాన్ని అందించి ముస్లింలకు మేలు చేసిందని గుర్తు చేశారు. మరోసారి తెలుగుదేశం ప్రభుత్వం వస్తే ప్రజలకు వీటితో పాటు ఎన్నో మంచి పథకాలు అందిస్తామన్నారు. కార్పొరేటర్ పరమేష్, జమాల్, డాక్టర్ శేషన్న, నాగార్జున, మంజు, లక్ష్మీనారాయణ, కస్తూరి వెంకటేశ్వర్లు, అల్లా బకాష్, శేషఫణి, శ్రీకాంత్, అభిలాష్, షబ్బీర్, మంగమ్మ, శ్రీదేవి, సువర్ణ, అమృత, హరి, మహానంది, ఎల్లప్ప, ఎల్లయ్య, శ్రీనివాసులు, కిరణ్, మల్లి, పెద్దయ్య పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న టిజి భరత్

ఎమ్మెల్యే గంగుల సుడిగాలి పర్యటన

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ: వచ్చే నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తనను మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే, ఆళ్లగడ్డ వైకాపా అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు.

సోమవారం ఆళ్లగడ్డ మండలంలోని చింతకొమ్మదిన్నె, చిన్న కందుకూరు, యస్. లింగందిన్నె, గూబగుండం, గోపులాపురం, పెరాయపల్లె, నల్లగట్ల, జి.జంబులదిన్నె, బత్తులూరు, బృందావనం, నందిం పల్లె, శాంతి నగరం, విజయనగరం గ్రామాలలో ఎన్నికల ప్రచార రోడ్ షోలో ఎమ్మెల్యే, వైసీపీ నాయకులు భూమా కిషోర్ రెడ్డితో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం వైకాపాతోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి గజ్జల రాఘవేంద్రారెడ్డి, ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు సురేంద్ర నాథ్ రెడ్డి, చింతకొమ్మదిన్నె నాయకులు ప్రభాకర్ రెడ్డి, చిన్న కందుకూరు నాయకులు గంగుల రామిరెడ్డి, నల్లగట్ల నాయకులు భాస్కర్ రెడ్డి, కసెట్టి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

టిడిపిని వీడి వైకాపాలో చేరిక: ఆళ్లగడ్డ మండలం చింతకొమ్మదిన్నె గ్రామంలో 15 కుటుంబాలు టీడీపీని వీడి వైసీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర రెడ్డి, తాలూకా వైకాపా నాయకులు భూమా కిషోర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



జి.జంబులదిన్నె గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం



ఆలూరులో ఇంటింటి ప్రచారంలో విరుపాక్షి

డ్రెయినేజీ సమస్యను పరిష్కరిస్తాం

- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి

ప్రజాశక్తి- ఆలూరు

ఆలూరులో డ్రెయినేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, అధికారంలోకి రాగానే సమస్యను పరిష్కరిస్తానని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.విరుపాక్షి తెలిపారు. సోమవారం పట్టణంలో వైసిపి నాయకులు వైకుంఠం మల్లికార్జున చౌదరి, మసాల పద్మజ, శశికళ కృష్ణ మోహన్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కొన్నేళ్లుగా అండర్ డ్రెయినేజీ వేస్తామని చెప్పి ఇంతవరకు వేయకపోవడంతో మురుగునీరు నిలిచి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నట్లు విరపాక్షి దృష్టికి తెచ్చారు. అధికారం చెపట్టగానే ఆలూరులో డ్రెయినేజీ, రోడ్లు, తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని హామీఇచ్చారు. జడ్‌పిటిసి ఏరూరు శేఖర్, ఎంపిపి రంగమ్మ, కిషోర్, మాజీ ఎంపిటిసి భాస్కర్, శ్రీధర్ పాల్గొన్నారు.

మోసపూరిత మేనిఫెస్టోలను నమ్మరు

శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి

పజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మోసపు మేనిఫెస్టోలను ప్రజలు నమ్మరని, జగనన్న మేనిఫెస్టోలో చెప్పిన హామీలన్నిటిని నెరవేర్చరాని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. సోమవారం నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 37 వార్డు నందమూరి నగరంలో వార్డు ఇన్చార్జి యూసఫ్ ఆధ్వర్యంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 37వ వార్డు నందమూరి నగర్ లో ఎన్నికల ప్రచారంలో ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలుకడం సంతోషంగా ఉందన్నారు. ఎన్నికల సమయానికి ప్రజల వద్దకు వచ్చి మాయ మాటలు, అపద్ధపు హామీలు ఇస్తూ మోసం చేయడానికి వస్తున్నారని, వారికి మరోసారి ఓటుతోనే బుద్ధి చెప్పాలని అన్నారు. నంద్యాల ఎమ్మెల్యేగా శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో దేశం సుధాకర్ రెడ్డి వార్డు వైసిపి నాయకులు అస్లాం, వసీం, నూర్ ,మహ బూబ్, మహమ్మద్, అబ్బాస్ ఆలీ, కలాం , చంద్రశేకర్, రాజేష్, చెన్నయ్య, సర్దార్, లింగమయ్య, ఫకీర్ భాష, సుబ్బరాయుడు, నాగరాజు నాయక్, దీపక్ నాయక్, వార్డు తూ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి

డోన్‌లో మళ్లీ రౌడీయిజం మొదలైంది

- మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి -ప్యాపిలి

గత 15 రోజుల్లోనే డోన్‌లో మళ్లీ రౌడీ ఇజమ్ మొదలైందని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆరోపించారు. మండలంలోని జక్కసానిగుంట్ల, నల్లమేకలపల్లి,చంద్ర పల్లె, గుడిపాడు గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బుగ్గన మాట్లాడుతూ గత ఐదేళ్లలో డోన్ నియోజకవర్గంలో ఎక్కడైనా ఒక్క గొడవ జరగలేదన్నారు. పుట్టిన ఊరుకు రోడ్డేయలేని వారు డోన్‌లో అభివృద్ధి మాట్లాడతారా అని ప్రతిపక్ష పార్టీ నేతలను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. జక్కసానికుంట్లకు రమ్మన్న'కోట్ల'కు ప్రతిసవాల్ విసురుతున్నా అన్నారు. డోన్ నియోజకవర్గానికి సకల సదుపాయాలు కల్పించామని, 40ఏళ్లకు పైన ఉన్న నీటి ఎద్దడిని మరో నెలరోజుల్లో పూర్తి చేస్తున్నామన్నారు. దశాబ్దాల కాలం ప్రస్తుత ప్రతిపక్షాలు అధికారంలో ఉన్నపుడు ఏం చేశారన్నారు.మరో రెండు నెలల్లో రూ.351 కోట్లతో వాటర్ గ్రిడ్ ద్వారా త్వరలోనే తుంగభద్ర నీరు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో జడ్పిటిసి శ్రీరామారెడ్డి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ పుల్లారెడ్డి,వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర రెడ్డి, సచివాలయ కన్వీనర్ మల్లికార్జున్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ పోదొడ్డి కృష్ణమూర్తి, కమతం భాస్కర్ రెడ్డి నాగభూషణ్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి,చిన్న రామాంజి,పర్వతం శ్రీనివాసులు, మధు, ఇంద్రసేనారెడ్డి, భయ్యపు రెడ్డి, భాస్కర్ రెడ్డి, రామకృష్ణ, సాగర్ రెడ్డి, పుల్లారెడ్డి, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

20 కుటుంబాలు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగాపల్లె పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అవుకు మండలం శివవరం గ్రామానికి చెందిన బండి పెద్ద పక్కిరా, ఎద్దుల కంబగిరి, తోకల ఓబులేషు, వలపు డేనియల్, బండి చిన్న ఫకీర, పసుపుల ఆదాయం, బండిర దానమయ్య, పెరుముల శేఖర్, ఎద్దుల పుల్లయ్య, బొంగురు దావీదు, పెరుమాల్ల హనక్, పొట్టిపాటి పావులయ్య, ఆవుల బాబు, బండి బ్రహ్మ కుమార్ సహా 20 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరాయి. ఈ సందర్భంగా బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తానన్నారు.



మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరుతున్న వైసిపి నాయకులు

టిడిపికి ఓటు వేస్తేనే అభివృద్ధి

మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గుర్తు సైకిల్ గుర్తుపై ఓటు వేస్తేనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని శ్రీశైలం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం నారాయణపురం, చిన్నదేవలాపురం, పెద్దదేవలాపురం, భోజనం గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల సురేష్ రెడ్డి, కంచర్ల మనోహర్ చౌదరి, కంచర్ల విజయరామిరెడ్డిల ఆధ్వర్యంలో, పెద్ద దేవా లాపురం గ్రామంలో నానుగొండ కృష్ణారెడ్డి, డిష్ రామలింగం, సుగాలి కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో, భోజనం గ్రామంలో తెలుగు యువత శ్రీశైలం నియోజకవర్గం అధ్యక్షుడు బి మల్లేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బుడ్డాకు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మెగా డీఎస్సీ, నిరుద్యోగ భృతి, మహిళా శక్తి వంటి అనేక పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను, ఎంపీ అభ్యర్థిగా బైరెడ్డి శబరి పోటీ చేస్తున్నామని సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త బన్నూరు రామలింగారెడ్డి, శశాంక్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు ఎన్ నరసింహారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు బైరెడ్డి సుబ్బారెడ్డి, కొరకంచి శంకర్ మైనార్టీ నాయకుడు జాకీర్ ఖాన్, తాటి కొండ బుగ్గ రాముడు, అమ్రోజ్ చంద్రయ్య, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డాకు ఘన స్వాగతం పలుకుతున్న నేతలు

మరోసారి ఆశీర్వదించండి : ఆర్థర్

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యేగా అందుబాటులో ఉన్నానని మరోసారి ఆశీర్వదించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోగురు ఆర్థర్ కోరారు. సోమవారం నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని మారుతీ నగర్‌లో ఆర్థర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరికి ఎల్లవేళలా అండగా ఉన్నానని చెప్పారు. కరోనా సమయంలో కూడా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి తన వంతు సహాయ సహకారాలు అందించానని, మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏపీ స్టేట్ స్టూడెంట్ యూనియన్ ప్రెసిడెంట్ నాగ మధు యాదవ్, కౌన్సిలర్ ఉండవల్లి ధర్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నందికొట్కూరు అధికార ప్రతినిధి షరీఫ్,మారుతి నగర్ నాయకులు సద్దాం, ఏసేపు, భాస్కర్, సుధాకర్, జూపాడుబంగ్లా షాజహాన్, పైపాలెం ఇ నాయతుల్లా తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఆర్థర్

ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలి

రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల పరిశీలకులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలన్నీ ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని జిల్లాలోని ఎన్నికల పరిశీలకులు, వ్యయ పరిశీలకులు అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం, శ్రీశైలం, నందికొట్కూరు, పాణ్యం, డోన్ అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు పంకజ్ కుమార్, ఆళ్లగడ్డ, నంద్యాల, బనగానపల్లి అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు అన్నవి దినేష్ కుమార్, పోలీస్ అబ్జర్వర్ హిమాన్సు శంకర్ త్రివేది, నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు ఎస్. మణికందన్ లతో కలిసి జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు జిల్లాలో ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, అభ్యర్థులకు చెందిన ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలలో భారత ఎన్నికల సంఘం సూచించిన నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ.... ఎన్నికల ప్రవర్తన నియమావళికి అనుగుణంగా వ్యవహరించాలని పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులను సూచించారు. సాధారణ ఎన్నికలు 2024 నియమావళి ప్రకారం ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు , సభలు అనుమతులకు ఇతర కార్యకలాపాల కోసం వచ్చే దరఖాస్తులను ఎన్నికల నియమాలు లోబడి అనుమతులు మంజూరు చేస్తామన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పటిష్టంగా అమలు చేస్తామన్నారు. ఎన్నికల ఉల్లంఘన ఫిర్యాదు స్వీకరించేందుకు తాము అందుబాటులో ఉంటామని వివరించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంతో పాటు లైవ్ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. అలాగే ఎన్నికల ఖర్చుకు సంబంధించి అసెంబ్లీ అభ్యర్థికి రూ.40 లక్షలు, పార్లమెంట్ అభ్యర్థికి 95 లక్షలు రూపాయలు దాటకూడదని... ఇందుకు సంబంధించిన అన్ని రకాల రిజిస్ట్రర్లు తప్పకుండా మెయింటెన్ చేయాలని వ్యయ పరిశీలకులు వివరించారు. పోటీలో ఉన్న అభ్యర్థులు బ్యాంకు ఖాతాలను నూతనంగా ప్రారంభించి ఆయా ఖాతాలను నుండే ఎన్నికల ఖర్చును వినియోగించాలన్నారు. అభ్యర్థుల ఖర్చు వివరాలకు సంబంధించి అడిషనల్ ఎక్స్పెండిచర్ ఏజెంట్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. మే 2, 6, 10వ తేదీలలో అభ్యర్థులు ఖర్చు చేసిన వివరాలకు సంబంధించిన రిజిస్టర్ లను తనిఖీ చేస్తామన్నారు. ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లో ఏ పార్టీకి కానీ, ఎవరికైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమను నేరుగా సంప్రదించాలని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు చేపట్టాల్సిన విధి విధానాలు, చేయాల్సిన ఖర్చు వివరాలను క్షుణ్ణంగా అభ్యర్థులకు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈ సమావేశంలో పోటీలో ఉన్న అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న అబ్జర్వర్స్



ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బుడ్డా కూతురు మేఘనా రెడ్డి దంపతులు

బాబు సూపర్ సిక్స్‌పై ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైల మండలం సున్నిపెంటలో శ్రీశైలం నియోజకవర్గం టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి కూతురు మేఘనా రెడ్డి భర్త జయంతు రెండవ రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించారు. ముందుగా కుమారస్వామి గుడి నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా బుడ్డా రాజశేఖర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడుసుమల్లి సుబ్బారావు,ప్రవీణ్ తేజ, ఏ.మల్లికార్జున, మైలా శ్రీను,రమణ, ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్ ఏ. జావెద్ జనసేన నాయకుడు నాగసాయి పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు .

మంత్రి బుగ్గనను మరోసారి గెలించాలి

- సప్తశైల రాజేష్



మహిళలకు కరపత్రాల ద్వారా అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రజాశక్తి-డోన్

డోన్ నియోజకవర్గాన్ని ఐదేళ్ల కాలంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని మరోసారి ఆయనను గెలిపించుకోవాలని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. సోమవారం ప్రచార కార్యక్రమంలో భాగంగా డోన్ పట్టణం లోని 2,3 వ వార్డులలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రచారం చేశారు. త్వరలో జరగబోయే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి మన బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ని అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కో ఆర్డినేటర్ టియి.దినేష్ గౌడ్,నంద్యాల జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పోస్ట్ ప్రసాద్,పట్టణ యూత్ అధ్యక్షులు రాజవర్ధన్,పట్టణ అధ్యక్షులు కురుకుంద హరి,కౌన్సిలర్లు ఆర్ట్ రమణ,సుంకన్న, వెంకటరాముడు,నాగేంద్ర,సుంకన్నవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వంశీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నుండి వైసిపిలోకి చేరిక

ప్రజాశక్తి - అవుకు

అవుకు మండలంలోని కొండమనాయన పల్లె గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు సోమవారం వైసిపి నాయకులు చల్లా సూర్యప్రకాష్ రెడ్డి సమక్షంలో వైసిపి పార్టీలోకి చేరారని వైసీపీ నాయకులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి అన్నారు. గ్రామానికి చెందిన సుమారు 20 కుటుంబాలు టిడిపి పార్టీని వీడి సొంత పార్టీ వైఎస్ఆర్ పార్టీలోకి చేరడం సంతోషకరమని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు చెప్పే ప్రలోభాలకు లొంగవద్దని సూర్యప్రకాశ్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో బనగానపల్లె శాసనసభ్యులుగా కాటసాని రామిరెడ్డిని, నంద్యాల ఎంపిగా పోచ బ్రహ్మానందరెడ్డిని మెజారిటీతో గెలిపించాలన్నారు. కోనేటి నాగరాజు,కోనేటి భాస్కర్, కోనేటి కష్ణ, శివుడు నాయక్, నుస్సాం చంద్ర,కోనేటి వెంకటేష్,, పెనుగొండ సురేష్, పరిగి చిన్న మద్దిలేటి, పెద్ద మద్దిలేటి,గోపాల ఈరన్న, కిట్టు తదితర కుటుంబాలకు చెందిన కార్యకర్తలు వైఎస్ఆర్ పార్టీలోకి చేరడంతో వైసీపీ పార్టీకి బలం చేకూరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చల్ల రాజశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తూ కండువా కప్పుతున్న చల్లా సోదరులు

టిడిపితోనే ఆర్యవైశ్యులకు గుర్తింపు

- మాజీ ఎమ్మెల్యే బీసీ

ప్రజాశక్తి - అవుకు

ఆర్యవైశ్యులకు గుర్తింపు రావాలంటే కేవలం ఒక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని మాజీ శాసనసభ్యులు బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం అవుకు పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆయన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతూ బనగానపల్లె తెలుగుదేశం అభ్యర్థిగా ఎన్నికలలో పాల్గొంటున్నాని మే 13న జరిగే ఎన్నికల్లో ఆర్యవైశ్యుల మద్దతు కావాలని కోరారు. గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో ఆర్యవైశ్యులకు రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు ఉండేదని ప్రస్తుతం వైఎస్ఆర్ పాలనలో ఆర్యవైశ్యులకు గౌరవం లేకుండా పోయిందని అన్నారు. ఆర్యవైశ్యులు వివిధ రంగాలలో ఉన్నారని వ్యాపారాల వలన జీఎస్టీ వసూలు అధికంగా జరుగుతున్నాయని అటువంటి వ్యాపారస్తులను ప్రభుత్వము ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. రాబోవు తెలుగుదేశం పాలనలో ఆర్యవైశ్యులకు కీర్తి ప్రతిష్టలు జరుగుతాయని ప్రతి ఒక్కరు తప్పకుండా తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటించాలని కోరారు. అనంతరం పట్టణంలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అంతేకాకుండా పట్టణంలోని రాజు వంశస్థులైన త్రివిక్రమ వర్మను కలిసిమద్దతు ప్రకటించాలని కోరారు. ఆర్యవైశ్యుల సమావేశంలో ఆర్యవైశ్య పెద్దలు మేడం ఆంజనేయులు, తల్లం నాగభూషణం, తాడేపల్లి నాగేంద్ర తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.



ఆర్యవైశ్యుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి.



ఆర్థికసాయం అందజేసిన ఆలయ ఈవో

దేవస్థాన ఉద్యోగి కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి - మహానంది

మహానంది దేవస్థానంలో గుమాస్తాగా ఉద్యోగంలో చేరి సూపరింటెండెంట్‌గా రిటైరైన పాతకోట (బాలసుబ్రమణ్యం) బాబురావు ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న దేవస్థానం కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఏఈఓలు, అర్చకులు, వేదపండితులు, దేవస్థానం ఉద్యోగ సంఘం వారు సోమవారం వారింటికి వెళ్లి తీవ్ర సంతాపాన్ని తెలిపారు. అంతిమ సంస్కారాల నిమిత్తం వారి కుమారుడు పాతకోట శివరామ్,కు మహానంది దేవస్థానం నుంచి 25,000 కార్యనిర్వహణాధికారి అందజేశారు.

టిడిపితోనే ముస్లిముల అభివృద్ధి : శైలజ

ప్రజాశక్తి - ఆత్మకూరు

ముస్లిం మహిళల అభివృద్ధి తెలుగుదేశం పార్టీలోనే సాధ్యమవుతుందని టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి సతీమణి బుడ్డా శైలజ అన్నారు. సోమవారం నాడు ఆమె ఆత్మకూరు పట్టణంలో పలు కాలనీలలో ముస్లిం మహిళల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె వారితో తెలుగుదేశం పార్టీ మహిళల కోసం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల మేనిఫెస్టో వివరాలు మహిళలకు వివరించారు. అనంతరం ఆత్మకూరు పట్టణానికి చెందిన రిటైర్డ్ తాసిల్దార్ రామకృష్ణను తెలుగుదేశం పార్టీ కండువా కప్పి ఆమె టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కౌన్సిలర్ మీరు యూనిస్, నూరు బేక్ నబి రసూల్, ముత్తు పెయింటర్ భాష, వాలంటరీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



రిటైర్డ్ తాసిల్దార్ రామకృష్ణను టిడిపి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బుడ్డా శైలజ

అనుమానాస్పద స్థితిలో

పాత్రికేయుడు మృతి

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలో ఎన్ఎస్ఆర్ పాత్రికేయుడుగా విధులు నిర్వహిస్తూ వైసిపి నాయకుడిగా ఉన్న మహేష్ (40) ఆదివారం రాత్రి అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఆత్మకూరు పట్టణంలోని ఆర్డిటి కాలనీలో ఇల్లు అద్దెకు తీసుకొని ఉంటున్న మహేష్ ఆదివారం ఉదయం శిల్పా చక్రపాణి రెడ్డి గెలుపుకు కాంక్షిస్తూ జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు ఆ పార్టీ కార్యకర్తలు తెలిపారు. సోమవారం ఉదయం మృతి చెందిన విషయాన్ని ఆ ఆర్ డి టి కాలనీ ప్రజలు వారు బంధువులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాన్ని స్థానిక పోలీసులు సందర్శించి కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడిపై పలుచోట్ల గాయాలు ఉన్నట్లు గుర్తించారు.



మృతి చెందిన నెత్తి కొప్పుల మహేష్

శాంతిరాంలో ఎఐపై శిక్షణ

ప్రజాశక్తి - పాణ్యం

స్థానిక నెరవాడ సమీపంలోని శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల నందు ఎం.సి ఏ.డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో 'చాట్ జి.పి.టి. ప్రాంప్ట్ ఇంజినీరింగ్' అనే అంశం మీద ఆరు రోజుల సర్టిఫికేషన్ ప్రోగ్రాం సోమవారం ప్రారంభమైంది. హైదరాబాద్‌కి చెందిన బ్రెయిన్ ఓ. విజన్ అనే ప్రముఖ ట్రైనింగ్ సంస్థ అనుబంధంతో ఈ ప్రోగ్రాం జరగుతోంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సి పాల్ డా. ఎం.వి. సుబ్రమణ్యం ట్రైనింగ్‌తో పాటు నిరంతరం ప్రాక్టీస్ చేయడం ప్రాముఖ్యతను విద్యార్థులకు సూచించారు. ట్రైనింగ్ వ్యాఖ్యాత పవన్ మాట్లాడుతూ ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ రంగంలో "చాట్ జి.పి.టి ప్రాంప్ట్ ఇంజినీరింగ్ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఎం.సి. ఏ.విభాగాధిపతి ఇందాద్ అలీ మాట్లాడారు. ఈ కార్యాక్రమంలో సి.యస్. ఈ. డిజైన్ విభాగాధిపతి డేవిడ్ సుకీర్తి కుమార్, డా. ఫారుక్, కో- ఆర్డినేటర్ జితేంద్ర, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

బుగ్గనను గెలిపించండి : అర్జున్ రెడ్డి

ప్రజాశక్తి - బేతంచెర్ల

ఎన్నికల కంటే ముందు వాగ్దానం ఇచ్చి అన్ని వాగ్దానాలు నెరవేర్చిన తన తండ్రి గారైన మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైయస్సార్ పార్టీ యువ నాయకులు మంత్రి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి అన్నారు. సోమవారం బేతంచెర్ల పట్టణంలో కొత్త బస్టాండ్ ఏరియాలోని మూడు నాలుగు వార్డులలో నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జున్ రెడ్డి, చలం రెడ్డి మాట్లాడుతూ వాటర్ గ్రిడ్ ద్వారా తాగునీటిని అందించిన ఘనత బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి దేనన్నారు. ఫ్యాన్ గుర్తులపై ఓటు వేసి వేయించి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చింతల నాగిరెడ్డి, ఇబ్రహీం, వాల్మీకి నాయకుడు మురళి కృష్ణ, నాగరాజు, బుగ్గన రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి

- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక
- వైసిపిలోకి టిడిపి నాయకులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక తెలిపారు. సోమవారం మండలంలోని వెంకటగిరి, బనవాసి ఫారం, పరమాన్‌దొడ్డి, నక్కలమిట్ట గ్రామాల్లో బుట్టా రేణుక రోడ్ షో నిర్వహించారు. గ్రామస్తులు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు నేరుగా ఇంటికే వచ్చాయన్నారు. జగనన్న అంటే నమ్మకమని, భవిష్యత్తు అని తెలిపారు. గతంలో టిడిపి ప్రభుత్వంలో పథకాలు పొందాలంటే జన్మభూమి కమిటీ మధ్యవర్తుల ద్వారా లంచాలు ఇస్తేనే పథకాలు అందేవని చెప్పారు. ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు, ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మండల అధ్యక్షులు బిఆర్.బసిరెడ్డి, సోగునూరు భీమిరెడ్డి పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న బుట్టా రేణుక

వైసిపిలోకి టిడిపి నాయకులు

ఎమ్మిగనూరు రూరల్ : మండలంలోని పరమాన్ దొడ్డి గ్రామానికి టిడిపి నాయకులు వైసిపిలో చేరారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక సమక్షంలో మండల అధ్యక్షులు బిఆర్.బసిరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు తెలుగు చిన్న నరసన్న, తెలుగు రామాంజనేయులు, తెలుగు గోవిందు, తెలుగు రంగన్న, తెలుగు హనుమంతు టిడిపిని వీడి వైసిపిలో చేరారు. వైసిపి పరమాన్‌దొడ్డి నాయకులు లక్ష్మీనారాయణ, గొల్ల రంగన్న, బోయ అనుమప్ప, చాకలి ఈరన్న, చాకలి మల్లయ్య, నరసప్ప పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న హేమలత, రామాంజనమ్మ

మంచి చేశాం.. ఆదరించండి...

- ఎంపిపి జూటూరు హేమలత, వైసిపి అభ్యర్థి విరుపాక్షి భార్య రామాంజనమ్మ

ప్రజాశక్తి - చిప్పగిరి

'మంచి చేశాం.. ఆదరించండి' అని ఎంపిపి జూటూరు హేమలత, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి భార్య రామాంజనమ్మ కోరారు. సోమవారం డేగులపాడు, చిప్పగిరిలో ప్రచారం నిర్వహించారు. ఎంపిపి హేమలత, కో కన్వీనర్ సత్తిరెడ్డి ఆధ్వర్యంలో వైసిపి అభ్యర్థి విరుపాక్షి భార్య రామాంజనమ్మ, తన కుటుంబ సభ్యులతో ఇంటింటికీ వెళ్లి వైసిపి అభ్యర్థులకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపిపి జూటూరు హేమలత, వైసిపి మండల కో కన్వీనర్ సత్తిరెడ్డి, సర్పంచులు గోవిందరాజులు, ప్రేమ్ కుమార్ మాట్లాడారు. కులమతాలు, పార్టీలకతీతంగా ప్రతి గడపకూ మంచి చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి తోడుగా నిలబడాలని కోరారు. ఎన్నికల్లో ఆయన నిలబెట్టిన ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షికి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక అందరికీ మంచి జరుగుతుందని, అభివృద్ధి పనులు చేసుకుందామని హామీ ఇచ్చారు. మాజీ సర్పంచి సురేష్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ గిరి, లాలుస్వామి, జూటూరు లింగన్న, నాని, ఓలయ్య, అంజి, దుర్గన్న పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాముడు

కార్మికులకు నష్టం కలిగించే పార్టీలను ఓడించండి

- సిఐటియు తాలూకా కార్యదర్శి రాముడు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

కార్మికులకు నష్టం కలిగించే పార్టీలను ఓడించాలని సిఐటియు తాలూకా కార్యదర్శి బి.రాముడు కోరారు. సోమవారం స్థానిక సుందరయ్య భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఎఐకెఎస్ తాలూకా కార్యదర్శి హనుమంతు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాముడు మాట్లాడారు. దేశంలో 2014 నుంచి పాలన సాగిస్తున్న బిజెపి ఉద్యోగ, కార్మిక వర్గాలకు వ్యతిరేకంగా చట్టాలు తెచ్చి కోట్లాదిమంది కార్మికులకు కనీస వేతనం లేకుండా చేసిందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రామిక దోపిడీకి పాల్పడుతున్నాయని తెలిపారు. వచ్చే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో కార్మిక వర్గానికి నష్టం చేసే పార్టీలను ఓడించాలని కోరారు. కనీస వేతనాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, వలసల నివారణ, ఉపాధి హామీ, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, వారసత్వ హక్కు కల్పించాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలనే డిమాండ్‌తో నిర్వహించే మే డేను జయప్రదం చేయాలని కోరారు. కె.ఆంథోని, ఎల్లేష్, రాజు, రమేష్, అబ్దుల్లా, నరసింహులు, కృష్ణ, రాజు, సురేష్ పాల్గొన్నారు.

బీసీల ఓట్లతో గెలిచిన బాలనాగిరెడ్డి సిగ్గుపడాలి

- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి

ప్రజాశక్తి - పెద్దకడబూరు

మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి మూడుసార్లు బీసీల ఓట్లతో గెలిచి, ఎమ్మెల్యేగా బరిలో బీసీ ఉంటే అక్కసు ఎందుకని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి ప్రశ్నించారు. సోమవారం మండలంలోని దొడ్డిమేకల, గంగులపాడు, రాగిమాన్ దొడ్డి, హెచ్.మురవణి, కొత్త గొల్లలదొడ్డి, హనుమపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవేంద్రరెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టిడిపి మహిళా జిల్లా ఉపాధ్యక్షులు నరవ శశిరేఖ, టిడిపి మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న మాట్లాడారు. మూడుసార్లు బీసీల ఓట్లతో గెలిచిన బాలనాగిరెడ్డి అదే బీసీ బిడ్డకు ఓటు వేస్తే రౌడీయిజం మొదలవుతుందని అనడం ఎంతవరకు సమంజసమని, ఈ విషయంలో బాలనాగిరెడ్డి సిగ్గుపడాలని అన్నారు. ఓటమి భయంతోనే నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మే 13న జరిగే పోలింగ్‌లో బీసీల సత్తా ఏమిటో బాలనాగిరెడ్డికి చూపించాలని కోరారు. నియోజకవర్గంలో 15 ఏళ్లు ఎమ్మెల్యేగా పని చేసిన బాలనాగిరెడ్డి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. టిడిపి నాయకులు మల్లికార్జున, హనుమంతురెడ్డి, విజయ్ కుమార్, బాబురావు, ప్రతాప్ రెడ్డి, నరసింహారెడ్డి, లక్మికాంత్ రెడ్డి, హరిశ్చంద్రారెడ్డి, అయ్యప్ప, హనుమేశప్పస్వామి, సోమన్న, వెంకటరెడ్డి, రాముడు, పెద్దయ్య, రంగన్న, సత్యగౌడ్, సొంటెన్న, నరసయ్య, రంగన్న, జయన్న, జనార్ధన్, గోనుమాను నరసన్న, మీ సేవ ఆంజనేయులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాఘవేంద్రరెడ్డి

ఊపందుకున్న టిడిపి ప్రచారం


ప్రజలకు అభివాదం చేస్తున్న గిరి మల్లేష్ గౌడ్

ప్రజాశక్తి- దేవనకొండ

టిడిపి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్, కర్నూలు ఎంపీ అభ్యర్థి కురువ నాగరాజుకు మద్దతుగా వీరభద్ర గౌడ్ కుమారుడు గిరి మల్లేష్ గౌడ్, ఎన్‌డిఎ కూటమి నాయకులు మండలంలో చేపట్టిన టిడిపి ప్రచారం ఊపందుకుంది. సోమవారం మండలంలోని వరిముక్కల, అలారుదిన్నె, వెలమకూరు, కూకటికొండ, సింగాపురం గ్రామాల్లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు, బిజెపి నాయకులు వెంకట రాముడు, రవి పర్యటించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. టిడిపి నాయకులు ఉచీరప్ప, బడిగింజల రంగన్న, మలకన్న, రామారావు నాయుడు, మల్లయ్య, ఈదుల దేవరబండ సుభాన్, మల్లికార్జున గౌడ్, సుభాన్, రాజశేఖర్ గౌడ్, రాజగోపాల్ గౌడ్, గిడ్డయ్య గౌడ్, పెద్దయ్య, మస్తాన్, వెలమకూరు సర్పంచి భాస్కర్ పాల్గొన్నారు.

వైసిపిని గెలిపించండి

- ఆలూరు అసెంబ్లీ అబ్జర్వర్ సురేంద్రరెడ్డి

ప్రజాశక్తి - దేవనకొండ

వైసిపి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి బి.విరుపాక్షి, కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యను గెలిపించాలని ఆలూరు అసెంబ్లీ అబ్జర్వర్ సురేంద్ర రెడ్డి, వైసిపి నాయకులు కోట్ల హరి చక్రపాణి రెడ్డి, విరుపాక్షి సోదరుడు వెంకటేష్ కోరారు. సోమవారం మండలంలోని మాచాపురం, ఈదుల దేవరబండ, నెల్లిబండ, బండగట్టు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు పచ్చ చొక్కాలకే పరిమితమవుతాయని తెలిపారు. మండల కన్వీనర్ తపాలా శ్రీనివాసులు, వైసిపి మండల నాయకులు ప్రభాకర్ రెడ్డి, మోహన్ రెడ్డి, రాజారెడ్డి, ప్రేమ్‌నాథ్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, లుముంబా, నిజాలు రెడ్డి, నారాయణరెడ్డి, దివాకర్ నాయుడు, లుముంబా, నాయకులు టోపీ యూసుఫ్ పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న సురేంద్రరెడ్డి

ఆలూరు అభ్యర్థుల్లో ఒకరు విత్ డ్రా

- బరిలో 12 మంది
- ఆర్ఓ రాము నాయక్

ప్రజాశక్తి- ఆలూరు

ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థుల్లో ఒకరు స్వతంత్ర అభ్యర్థి బుడగ జంగాల ఎప్పె లక్ష్మన్న నామినేషన్‌ను ఉపసంహరించుకున్నట్లు ఆర్ఓ రాము నాయక్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడారు. ఆలూరు అసెంబ్లీ అభ్యర్థులుగా 15 మంది 25 నామినేషన్లు వేయగా, పరిశీలనలో ఇద్దరు తిరస్కరణకు గురయ్యారని, ఒకరు విత్ డ్రా చేసుకున్నారని చెప్పారు. మిగిలిన 12 మంది బరిలో ఉన్నారు. వీరిలో రాజకీయ పార్టీ అభ్యర్థుల గుర్తుల ద్వారా ఆరుగురు, స్వతంత్ర అభ్యర్థులుగా ఆరుగురు పోటీలో ఉన్నట్లు ఆర్ఓ తెలిపారు. ఆరకట్ల నవీన్ కిషోర్ (కాంగ్రెస్) హస్తం, హెచ్.రామలింగయ్య (బీఎస్పీ) ఏనుగు, బి.విరుపాక్షి (వైసిపి) ఫ్యాన్, బి.వీరభద్ర గౌడ్ (టిడిపి) సైకిల్, ఎన్.మోహన్ ప్రసాద్ (బిసివైపి) చెరకు రైతు, ఎస్.షేక్షావలీ (జెబిఎన్‌పి) బ్యాటరీ టార్చి, ఎం.అమనుల్లా (స్వతంత్ర) బల్లా, ఆదోని ఆంజనేయులు (స్వతంత్ర) డిష్ యాంటినా, రంగస్వామి కావలి (స్వతంత్ర) ఉంగరం, ఆర్.లోకనాథ్ (స్వతంత్ర) బకెట్, బి.సత్యన్న (స్వతంత్ర) ఆపిల్, హెబ్బటం వన్నూరప్ప (స్వతంత్ర) వజ్రం గుర్తు కేటాయించినట్లు తెలిపారు.

ఇద్దరు ఉపసంహరణ

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి మురళీ

మంత్రాలయం : ఎమ్మెల్యే అభ్యర్థులుగా 10 మంది నామినేషన్లు దాఖలు చేయగా సోమవారం ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకు న్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.మురళీ తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేసిన ఎన్.యశోదమ్మ, ఎన్.రామకృష్ణారెడ్డి నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. ప్రస్తుతం 8 అభ్యర్థులు బరిలో నిలవగా వారికి పార్టీ గుర్తులు కేటాయించామని ఆయన తెలిపారు. వై.బాలనాగిరెడ్డి (వైసిపి) ఫ్యాన్ గుర్తు, ఎన్.రాఘవేంద్ర రెడ్డి (టిటిడి) సైకిల్ గుర్తు, పిఎస్.మురళీకృష్ణ దొర (కాంగ్రెస్) హస్తం గుర్తు, సామ్యేల్ (బీఎస్పీ) ఏనుగు గుర్తు, ఆర్.రాఘవేంద్ర రెడ్డి (జెజెపి) పెన్ స్టాండ్, సి.పరమేష్ (స్వతంత్ర అభ్యర్థి) ల్యాప్ ట్యాప్, కె.నాగిరెడ్డి (స్వతంత్ర అభ్యర్థి) విజిల్, ఎం.రాఘవేంద్ర రెడ్డి (స్వతంత్ర అభ్యర్థి) ప్రెజర్ కుక్కర్ గుర్తులు కేటాయించినట్లు చెప్పారు.

పింఛనుదారులు ఇబ్బంది పడొద్దు

- ఎంపిడిఒ బరేన్ సాహెబ్, ఇఒఆర్ డి బాలన్న

ప్రజాశక్తి - చిప్పగిరి



పింఛను అందుకుంటున్న లబ్ధిదారులు ఎవరూ సచివాలయ కార్యాలయానికి రానవసరం లేదని, ఇంటి దగ్గరికి వచ్చి అందజేస్తామని ఎంపిడిఒ బరేన్ సాహెబ్, ఇఒఆర్‌డి బాలన్న తెలిపారు. సోమవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బ్యాంకు ఖాతా ఉన్న వారందరికీ వారి ఖాతాలకే పింఛను డబ్బులు జమ చేస్తామన్నారు. బ్యాంకు ఖాతాలకు ఆధార్ లింక్ లేకపోయినా, మొబైల్ నెంబర్‌కు లింకు లేకపోయినా, ఖాతా నెంబర్ పని చేయకపోయిన వారిని గుర్తించి ఇంటి దగ్గరికి వచ్చి పింఛను అందజేస్తామని తెలిపారు.

టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - నందవరం

ఎన్నికల సమీపిస్తున్నందుకు గ్రామగ్రామాల్లో టిడిపి ఇంటింటి ఎన్నికల ప్రచారం ముమ్మరం చేసింది. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ.జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం జగ్గాపురం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకులు గురురాజ్ దేశాయ్ మాట్లాడారు. గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమం కావాలంటే కచ్చితంగా టిడిపిని గెలిపించాలని కోరారు. టిడిపి ప్రభుత్వంలో ప్రతి కుటుంబమూ అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రజల యోగక్షేమం, రాష్ట్రాభివృద్ధి మత్రమే ధ్యేయంగా పెట్టుకొన్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీవీకి ఓటు వేయాలని కోరారు. పంచాయతీ వ్యవస్థను వైసిపి ప్రభుత్వం కాలరాసిందని, పంచాయతీ నిధులు వాడుకొని సర్పంచుల అభివృద్ధి పనులకు అడ్డుకట్ట వేసిందని విమర్శించారు. పంచాయతీలు అభివృద్ధి చెందాలంటే టిడిపిని గెలిపించాలని తెలిపారు. నందవరంలో జడ్‌పి మాజీ వైస్ ఛైర్మన్ పుష్పావతి, టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు నాగరాజు గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. క్లస్టర్ ఇన్‌ఛార్జి ఖాసీంవలీ, టిడిపి జగ్గాపురం నాయకులు బోయ నరసింహులు, కొట్టాల రంగన్న, జి.గోపాల్, మల్లేష్, రామన్న గౌడ్, మస్తాన్, హాలహర్వి దావీదు, వడ్డే గోపాల్, రెహమాన్, రఫీక్, నవీన్, దేశాయ్ యూత్ అధ్యక్షులు సాధిక్, తోట పాండు, నాగలదిన్నె యువ నాయకులు సలీం, దస్తగిరి పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న గురురాజ్ దేశాయ్

పాణ్యం అసెంబ్లీ బరిలో 14 మంది అభ్యర్థులు

-ఇవిఎం కమిషనింగ్‌కు తప్పనిసరిగా హాజరు కావాలి
-పాణ్యం అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి నారపురెడ్డి మౌర్య

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

పాణ్యం అసెంబ్లీ అభ్యర్థుల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత 14 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు పాణ్యం అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి నారపురెడ్డి మౌర్య తెలిపారు. సోమవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో పాణ్యం అసెంబ్లీ స్థానానికి పోటీ చేయు అభ్యర్థులకు కేటాయించిన గుర్తుల వివరాలను అభ్యర్థులకు పాణ్యం అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఉపసంహరణ గడువు ముగిసిన అనంతరం పాణ్యం అసెంబ్లీ స్థానానికి 14 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు చేశామన్నారు. ముందుగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు, రిజిస్టర్ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులకు ఆప్షన్ మేరకు గుర్తులు కేటాయించామన్నారు. ఫార్మ్-ఏ, ఫార్మ్-బి ఇచ్చిన పార్టీల వారికి పార్టీ రిజర్వ్ చేసిన గుర్తే కేటాయించడం జరుగుతుందన్నారు. ఎలక్షన్ ఏజెంట్స్‌ను ఏర్పాటు చేసుకోవాలనుకునే వారు ఫార్మ్-8 ఇవ్వడంతో పాటు వ్యయ నిర్వహణ కోసం ఒకరిని ఏర్పాటు చేసుకోవచ్చని అన్నారు. ఇవిఎం కమిషనింగ్ కు సంబంధించి మే 2వ తేది నుంచి మే 5వ తేది వరకు ఉ.8గం.ల నుండి సా.6గం.ల వరకు ఇవిఎం మెషీన్‌లో సింబల్ లోడింగ్ తదితర కార్యక్రమాలు పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతాయని, అభ్యర్థులు,ఏజెంట్ లు అందుబాటులో ఉండాలన్నారు. అభ్యర్థులు పోలింగ్ కేంద్రాల కానీ, ఏదైనా ఏరియాలో సమస్య ఉన్న అందుకు తగిన వివరాలను వ్రి లిస్ట్ రూపంలో రేపు అందజేస్తే అందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని కూడా అభ్యర్థులకు సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణను మే 1వ తేది వరకు పొడిగించామన్నారు. బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్ కోసం రెండు ఫోటోలను కూడా అందజేయాలన్నారు. ప్రచారానికి సంబంధించి అనుమతులు ఆన్లైన్ సువిధా పోర్టల్ ద్వారా అనుమతులు ఇచ్చామన్నారు. నామినేషన్లు వేసినప్పటి నుండి అభ్యర్థి ఖర్చు చేసిన వివరాలను మే 1వ తేది, 5వ తేది, 10వ తేదిన మూడు సార్లు అబ్జర్వర్ పరిశీలిస్తామని అభ్యర్థులకు తెలిపారు.

అభ్యర్థుల పేర్లు, పార్టీ, అభ్యర్థికి కేటాయించిన గుర్తులు: కాటాసాని రామభూపాల్ రెడ్డి- వైసిపి, సీలింగ్ ఫ్యాన్, గౌరు చరితారెడ్డి- టిడిపి సైకిల్‌గుర్తు, గౌస్ దేశాయ్-సిపిఐ(ఎం) సుత్తి సుత్తి కొడవలి నక్షత్రం, దాసరి రామ శేషయ్య- బిఎస్‌పి ఏనుగు, కె.కృష్ణమాచారి-ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి క్యాన్, ఎం.జమన్న- జన సహాయ శక్తి పెట్రోల్ పంప్, తెలుగు భాస్కర్-నవరంగ్ కాంగ్రెస్ పార్టీ బకెట్, బత్తుల చిన్నయ్య -ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సింహం, బొగ్గుల మహేంద్ర బాబు-సూపర్ రేంజర్స్ పార్టీ మ్యాచ్‌బాక్స్, మల్లపు రాజు-ఇండియా ప్రజాబంధు పార్టీ ట్రంపెట్, రేగడి రఘురామిరెడ్డి- జై భారత్ జాతీయ పార్టీ బ్యాటరీ టార్చ్, హరున్-అన్న వైఎస్ఆర్ పార్టీ, గ్యాస్ సిలిండర్,

స్వతంత్ర అభ్యర్థుల పేర్లు, గుర్తులు : పుసులూరి చిరంజీవి -కెమెరా, జలదుర్గం సీతమ్మ-విజిల్, సమావేశంలో కల్లూరు తహశీల్దార్ మునివేలు, ఎన్నికల సిబ్బంది, అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు



నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

కోడుమూరు టిడిపి అభ్యర్థి బొగ్గుల దస్తగిరి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాల ఆదర్శంగా తీర్చిదిద్దుతానని కోడుమూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి అన్నారు. కోడుమూరు నియోజకవర్గ సీనియర్ టిడిపి నేత డి.విష్ణువర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయన సోమవారం కోడుమూరు మండల కేంద్రంలో ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని నిర్వహించారు. విష్ణుసేన అధ్వర్యంలో చేపట్టిన పలు సేవ కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. అనంతరం నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల కర పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కెఇ.మల్లికార్జున్ గౌడ్, రవీందర్ గౌడ్, గోపాల్ నాయుడు, బలరాముడు, బడేస గౌడ్,కృష్ణారెడ్డి, బి.మధు, భాస్కర్, గజేందర్ గౌడ్, చంద్ర, కౌలుట్ల, గంగాధర్, రాము జనసేన నాయకులు కార్యకర్తలు, మండల,గ్రామ,బూత్ స్థాయి కార్యకర్తలు, టిడిపి,జనసేన అభిమానులు, విష్ణుసేన నాయకులు పాల్గొన్నారు.



రెండు నామినేషన్లు ఉపసంహరణ

ప్రజాశక్తి- పత్తికొండ

పత్తికొండ ఆర్‌డిఒ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి నీలపు రామలక్ష్మి మాట్లాడుతూ పత్తికొండ ఎమ్మెల్యే అభ్యర్థులుగా 14 నామినేషన్లు దాఖలు అయ్యాయన్నారు. మూడు రిజెక్ట్ చేశామని, మంకె లక్ష్మీదేవి, మిద్దె వెంకటేశ్వర్లు నామినేషన్లను ఉపసంహరించుకున్నారని అన్నారు. అభ్యర్థులు క్రిమినల్ కేసులు ఉంటే పేపర్ ప్రకటన ఇవ్వాలన్నారు. మొదటి ప్రకటన 29-4-2024 నుండి 3-5-2024, రెండవ ప్రకటన 4-5-2024 నుండి7-5-2024 , మూడవ ప్రకటన 8-5-2024 నుండి11-5-2024 ఇవ్వాలని అన్నారు.



ప్రతి ఇంటికి లబ్ధి చేకూరింది : ఎమ్మెల్యే శ్రీదేవి

ప్రజాశక్తి-పత్తికొండ

జగన్ పాలనలో ప్రతి ఇంటికీ లబ్ధిచేకూరిందని వైసిపి పత్తికొండ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి అన్నారు. సోమవారం పత్తికొండ పట్టణం రాజీవ్ నగర్ , బండగేరి కాలనీలో మాజీ ఎంపిపి నాగరత్నమ్మ ,ఎంపిపి నారాయణదాస్, సర్పంచ్ కొమ్ము దీపిక, వైస్ సర్పంచి పల్లె కళావతి కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వృద్ధులు, మహిళలను ఆప్యాయంగా పలకరించారు. ఐదేళ్లలో జరిగిన మంచిని వివరించారు. చంద్రబాబు నాయుడు డ్వాక్రా మహిళలకు, రైతులకు రుణ మాఫీ చేస్తానని గతంలో మోసం చేశాడని, మరోసారి అవే అబద్ధాలతో ఓటు అడిగేందుకు వచ్చినా నమ్మొద్దని సూచించారు. పారదర్శక పాలన చేస్తున్న జగన్మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. బివై రామయ్యను ఎంపీగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కారం నాగరాజు మాజీ సర్పంచి సోమశేఖర్ పల్లె ప్రతాపరెడ్డి, లలిత హోటల్ రామచంద్రారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, యూత్ లీడర్ హరీష్ రెడ్డి ఎంఎస్.మధు పాల్గొన్నారు..

సి.బెళగల్ మండలంలో వైసిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-సి బెళగల్

సి.బెళగల్ మండలం బురన్ దొడ్డి, కష్టదొడ్డి, గొల్లలదొడ్డి గ్రామాలలో వైసిపి అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. హర్షవర్ధన్ రెడ్డి, ఆదిమూలవు సతీష్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు మంచి జరిగిందని అన్నారు.. జగనన్న అంటే మన నమ్మకం అని, జగనన్నే మన భవిష్యత్తు అని అన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో పథకాలు లబ్ధిపొందాలంటే మధ్యవర్తులకు లంచాలు ఇచ్చేవారని, ఇప్పుడు అలాంటిది లేకుండా అర్హులైన లబ్ధిదారులకు ఇంటికే నేరుగా పథకాలు వస్తున్నాయని అన్నారు.. జగనన్న విడుదల చేసిన మేనిఫెస్టో చిన్న, పెద్ద, కులం, మతం తేడా లేకుండా అందరికీ మరింత లబ్ధి చేకూరేలా ఉందని అన్నారు.. వైద్యం విషయంలో అర్ధరాత్రి అయినా తనను కలవవచ్చని, ప్రతి ఇంటికి నేనే డాక్టర్ ను అవుతానని డా.ఆదిమూలపు సతీష్ అన్నారు.. అలాగే విద్య, వైద్యం విషయంలో ఏ అవసరం ఉన్న తన ఫోన్ నెంబర్ కు కాల్ చేయవచ్చని నెంబరును గ్రామస్తులకు హామీ ఇచ్చారు. .నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా జగనన్న నాయకత్వం లో అభిబుద్ధి చేస్తానని అన్నారు.. రానున్న మే13 జరిగే ఎలక్షన్ లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా ఆదిమూలపు సతీష్‌ను, , ఎంపీగా బివై రామయ్య అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు..



వృద్ధురాలి సమస్యలు తెలుసుకుంటున్న ఎ.సతీష్, హర్షవర్ధన్

అభివృద్ధి సంక్షేమం టిడిపి లక్ష్యం : టిజిభరత్

టిడిపిలో చేరిన వైసిపి ఎస్‌సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా తాము ముందుకు వెళతామని కర్నూలు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి టిజి భరత్ అన్నారు. నగరంలోని వెలుగు ఎంఆర్‌పిఎస్ , మహిళా భద్రత వ్యవస్థాపక అధ్యక్షుడు,వైసిపి ఎస్‌సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణతో పాటు 45, 46వ వార్డులకు చెందిన మహిళలు యువకులు టిడిపిలో చేరారు. 14వ వార్డుకు చెందిన యువకులు శ్రీనివాసులు, రాజేష్, మురళి, చైతన్య, చిత్తారి వీధికి చెందిన శ్రీదేవి, మణి, 12వ వార్డుకు చెందిన అఫ్రోజ్, మెహబూబ్ బాషా, తాహిద్, షాహిద్, ఆరిఫ్, 45వ వార్డుకు చెందిన యువకులు మహేష్ శంకర్, మని వైసిపిని వీడి టిడిపిలో చేరారు. టిజి భరత్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం టిజి భరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ ఐదేళ్ల పాటు ప్రజలకు సరైన పరిపాలన అందలేదన్నారు. ప్రజల కష్టాలు తీరి సంక్షేమం, అభివృద్ధి అందాలంటే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. చంద్రబాబును సిఎంను చేసుకున్నప్పుడే ఎపికి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. పేదలకు ఇళ్లు, ఇళ్ల పట్టాలు అందించిన ఘనత చంద్రబాబుకు దక్కిందన్నారు. ఇక కర్నూల్లో ప్రజలకు మంచి చేసేందుకే తాను రాజకీయాల్లో ఉన్నట్లు టిజి భరత్ తెలిపారు. తనకు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ తన విజయం కోసం కృషి చేయాలన్నారు. ఆ తర్వాత ఐదేళ్ల పాటు ప్రజలకు మంచి పాలన అందించే బాధ్యత తాను తీసుకుంటానని టిజి భరత్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు అబ్బాస్, రామాంజనేయులు, విజయలక్ష్మి, వెలుగు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రామంజి, జమ్మన్న, శివ, జనార్ధన్, సందీప్, శేఖర్, రాముడు పాల్గొన్నారు.



టిజి.భరత్ సమక్షంలో టిడిపిలో చేరుతున్న వైసిపి ఎస్‌సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ

వైసిపి పాలనకు చరమగీతం పాడాలి

- మాజీ ఎమ్మెల్యే బీసీ

ప్రజాశక్తి - బనగానపల్లె

వైసిపి నియంతృత్వ పాలనకు అందరం కలిసికట్టుగా చరమగీతం పాడాలని మాజీ ఎమ్మెల్యే టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సంజామల మండలం ఆకుమల్ల గ్రామానికి చెందిన కమాల్ బాషా, అమీర్ బాషా, ఖాసీం బాషా, హుసేన్ బాషా, మహబూబ్ బాషా, నాగూర్ బాషా, హాజీవలి, జమాల్ బాషా, మౌలాలి, ఖాసీం, రవీంద్ర, యూసుఫ్, తిరుపంరెడ్డి, శ్రీను, శివ, కంభయ్య, కంభగిరి రాముడు, టైలర్ సుంకన్న, రవి, సుందరయ్య, శ్రీకాంత్, నాగరాజు తదితర 25 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి టిడిపి కండువాలు కప్పి పార్టీలోని ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిసి మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం సాధ్యమన్నారు. 15 రోజులు అందరం కష్టపడి టిడిని అధికారంలోనికి తీసుకువస్తామన్నారు. నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి బాట పట్టాలి అంటే బిసి జనార్దన్ రెడ్డితోనే సాధ్యమని వైసిపిని వీడి టిడిపిలో చేరినట్లు తెలిపారు. వచ్చే ఎన్నికలలో బిసి జనార్ధన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.



బిసి జనార్ధన్‌రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరుతున్న యువకులు